RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :331 శనివారం , మార్చి 28, 2026, పేజీలు -20 వెల :5/-

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర



తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ నగరంలో శ్రీరామనవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

- మిగతా2లో

# కమనీయం..సీతారామ కళ్యాణం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

- మిగతా2లో



## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించిపోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక

- మిగతా2లో




## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతా రామ చంద్ర స్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాద బద్దంగా పండితులు కళ్యాణోత్సవసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.



## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు.

- మిగతా2లో

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు

- మిగతా2లో



## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ రసాయనం వల్ల పర్యావరణం, మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు.

- మిగతా2లో



## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధానన్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల

- మిగతా2లో

## దేశీయ విమానయానరంగం భద్రత

తెలంగాణ పత్రిక ప్రతినిధి : దేశంలోని పౌర విమానయాన రంగంలో భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. 50 శాతం వాణిజ్య విమానాల్లో సాంకేతిక లోపాలు ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ తాజాగా వెల్లడించింది. ఏడాదికాలంగా చేపట్టిన తనిఖీల్లో వాటిని

- మిగతా2లో



## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమత మవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది.

- మిగతా2లో



## ఎల్‌బి స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లుపూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 28 నుంచి ఎల్ బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్టేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవితో

- మిగతా2లో

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

-మొదటిపేజీ తరువాయి

ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామనవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

-మొదటిపేజీ తరువాయి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆటో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహం పై పడేలా చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

-మొదటిపేజీ తరువాయి

రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించింద న్నారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది. అదనంగా, కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట కూడా నిరంతరం లీక్ అవుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ఇంకా ?. మూడు నెలల క్రితం సముద్రంలో ఒక చమురు నౌక మునిగిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. ఈ ఘటనల వల్ల సముద్రంలోని వందలాది చేపలు, సముద్ర తాబేళ్లు వంటి జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే, ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్పియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు అధికార సిబ్బంది శుభ్రపరిచే చర్యలు చేపడుతున్నారు.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయ వ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్టాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

-మొదటిపేజీ తరువాయి

వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ పై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరత్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

# కమనీయం..సీతారామ కళ్యాణం

-మొదటిపేజీ తరువాయి

ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

-మొదటిపేజీ తరువాయి

అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు,నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

-మొదటిపేజీ తరువాయి

పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం.దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణ హితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

# దేశీయ విమానయానరంగం భద్రత

-మొదటిపేజీ తరువాయి

ఏడాదికాలంగా చేపట్టిన తనిఖీల్లో వాటిని గుర్తించామని, తరచూ అవే సాంకేతిక సమస్యలు వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నది. జనవరి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు 754 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 377 విమానాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆడిట్ చేసిన వాటిలో ఇండిగో విమానాల సంఖ్యే ఎక్కువని.. లోపాలు కూడా వాటిలోనే అధికంగా ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి మూడు వరకు 405 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 148 ఫ్లైట్లలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నది. కొన్ని లోపాలు రిపీట్ అయ్యాయని తెలిపింది. 166 ఎయిరిండియా, 101 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో తనిఖీలు చేపట్టారు. వాటిల్లోనూ లోపాలు వెలుగు చూశాయి. దాదాపు సగం ఈ రెండు విమానయాన సంస్థలకు చెందిన వాటిల్లోనే ఉన్నాయి. ఈ స్థాయిలో లోపాలు వెలుగు చూడటంపై కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. ఇవి ప్రయాణికుల భద్రత, సంస్థల విశ్వసనీయతపై ప్రభావం చూపిస్తాయని హెచ్చరించింది. గత ఏడాది అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియాపై డీజీసీఏ నిర్వహించిన ఆడిట్‌ను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆ ఆడిట్‌లో దాదాపు 100 భద్రతాలోపాలను గుర్తించారు. అందులో 7 ఉల్లంఘనలు లెవెల్-1కి సంబంధించినవని, వాటివల్ల తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో వెంటనే వాటిని సరిచూసుకోవాలని ఎయిరిండియాకు డీజీసీఏ సూచించింది. విమానాల మోడళ్లను బట్టి శిక్షణ విషయంలో వ్యత్యాసాలు ఉండటాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ప్రస్తావించింది. 2025 చివరి నాటికి భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి 19 నోటీసులను విమానయాన సంస్థలకు డీజీసీఏ జారీ చేసింది. వాటిలో 9 నోటీసులు ఎయిరిండియాకే వెళ్లాయని వెల్లడించింది.

# ఎల్‌బి స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 28 నుంచి ఎల్ బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్టేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రీడల పట్ల అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న శాసనసభ్యుల క్రీడోత్సవ పోటీలను ఘనంగా నిర్వహించబోతున్నామని, తద్వారా రాష్ట్రంలో క్రీడల పట్ల అవగాహన ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించ బోతున్నామని తెలిపారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా నిర్వహించబోతున్న ఈ క్రీడా పోటీలలో పార్టీల భేద భావాలు లేకుండా, అన్ని పక్షాల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో టగ్ ఆఫ్ వార్, ఫుట్బాల్, క్రికెట్ , కబడ్డీ, వాలీబాల్ బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్, తోపాటు కొన్ని రిక్రియేషనల్ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నయని తెలిపారు. ఈ పోటీలు వీక్షించడానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పించబోతున్నామని, అందరికీ అవసరమైన సౌకర్యాలను సమకూర్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కిరణ్ ముదల్కర్ విజయం

- కొత్తగూడెం లీగల్

భద్రాద్రికొత్తగూడెం,మార్చి27 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు గురువారం రాత్రి వెలువడ్డాయి. రాత్రి 11 గంటల వరకు ఓట్ల లెక్కింపు కొనసాగగా అధ్యక్ష పదవికి కిరణ్ కుమార్ ముదల్కర్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలు-1గా షాజహాన్ పర్వీన్, ఉపాధ్యక్షుడు-2గా కాటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా గడిపల్లి మహేశ్వరరావు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా గడదాసు నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా జి. సంధ్యారాణి గెలుపొందారు. అలాగే క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శులుగా బానోతు దేవదాస్ మరియు నకిరేకంటి ఉమ ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా మల్లెల ఉషారాణి ఏకగ్రీవంగా ఎంపికైన విషయం తెలిసిందే. మొత్తం 328 ఓట్లలో 309 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా, విజేతలను పలువురు న్యాయవాదులు అభినందించారు.





సైడ్ హెడ్‌లైన్స్:.రాత్రి 11 గంటల వరకు ఓట్ల లెక్కింపు. అధ్యక్షుడిగా కిరణ్ ముదల్కర్ ఘన విజయం.మహిళా ప్రతినిధిగా మల్లెల ఉషారాణి ఏకగ్రీవ ఎంపిక.భారీగా ఓటింగ్ నమోదైన బార్ అసోసియేషన్ ఎన్నికలు.

# పెట్రోల్ గ్యాస్ ఇంధనం సరఫరా పై వదంతులు నమ్మొద్దు

-అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు
-అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి
-జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు
-హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు
-సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 మార్చి

మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో LPG గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (LPG) సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 LPG గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్ళు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్



పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో ప్రజలు గమ నించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు. వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమయం, డబ్బు వృధానే కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

# వైభవంగా శ్రీ సీత రామచంద్రస్వామి కళ్యాణం

-కన్నుల పండగ శ్రీరామనవమి ఉత్సవాలు
-మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక చండూరు మార్చి 27

నల్గొండ జిల్లా చండూరు మండలంలో శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 26వ తారీకు నాడు 27వ తారీకు రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి భద్రాచలంలో ఉన్న స్వామి వారు చండూర్ లో ఉన్న స్వామి వారు ఒకే ఒకే రూపంలో పిలుస్తారు. సీతారామచంద్ర స్వామి ఆలయం ఉంటుంది, ప్రతి శ్రీరామనవకి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తారు. సీతారామచంద్రస్వామి ఆలయానికి భక్తులు ఆలయాన్ని దర్శించుకుంటారు శ్రీరామచంద్రుని దర్శించుకోవడానికి శ్రీరామనవమి రోజున అధిక



సంఖ్యలో భక్తులు వచ్చి రాముల వారి దర్శనాన్ని చేసుకుని వారి మొక్కలని తీర్చుకుంటారు. సీతారామచంద్ర కళ్యాణం కనువిందులుగా కనుల పండుగ ల నిర్వహిస్తారు. ఈ చండూరులో సీతారామచంద్రస్వామి ఆలయానికి దశాబ్దాల చరిత్ర ఉంది. శ్రీరామనవమికి సీతారామచంద్ర స్వామికి కళ్యాణం వేడుకలు అంగరంగ వైభవంగా భక్తులతో కలిసి కందాల వంశస్థులు శ్రీనివాసచార్యులు, శ్రీమన్



పూజారులు కళ్యాణం జరిపిస్తారు. ఈ కళ్యాణానికి పట్టువస్త్రాలలో ముత్యాల తలంబ్రాలతో కళ్యాణంలో నాయకులు ,మండల నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారు. బ్రహ్మోత్సవాలు మార్చి నెల 27వ, ధ్వజ రోహనం, ఎదుర్కోలు పల్లకి సేవ నిర్వహిస్తారు, 27వ తారీఖున మహా కళ్యాణం బ్రహ్మోత్సవాల అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిపై మహిళాడాక్టర్ల వేధింపులు

-షుగర్ మాత్రలు మింగి ఏఎన్ఎం ఆత్మహత్య యత్నం
-మెరుగైన చికిత్స కోసం మెదక్ ఆసుపత్రికి తరలింపు

వెల్దుర్తి మండలం ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 మార్చి

వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పేత్తనం నెలకొంది. ఆస్పత్రిలోఉన్న మహిళ వైద్యుల వేధింపులు తాళ్లలేక ఓమహిళఎ ఎన్ఎం షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా సౌజన్య శిరీషలు విధులు నిర్వహిస్తున్నారు. వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రిలో సెకండ్ ఎ ఎన్ఎం గాపనిచేస్తున్న రజినిను అర్థాంతరంగా మధ్యాహ్నం సమయంలో అస్పత్రియుడిసి శ్రీలత మాసాయిపేట బిసబ్ సెంటర్లో సిబ్బంది లేరనితక్షణమే వెళ్లాలని ఆదేశాలు జారీ చేయడంతో విధుల్లో ఇలాంటి వేధింపులు ఏమిటి మనస్థాపానికి గురైన రజిని ఆస్పత్రిలోని ఓ గదిలో గల మెట్ ఫార్మిన్ 500 ఎంజి 4 షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్య



యత్నానికి పాల్పడింది గమనించిన సిబ్బంది రజినీకి కు తాత్కాలిక వైద్యం అందించారు.ఈ విషయమై రజిని మాట్లాడుతూ ఆస్పత్రిలో గత కొద్ది రోజులుగా ఇద్దరి వైద్యులు తన విధి నిర్వహణ విషయంలో చాలా ఇబ్బంది పెడుతున్నారని కంటతడి పెట్టారు. చిన్న ఉద్యోగంమీదే బ్రతికే తాను వైద్యుల వేధింపులు భరించలేక గత కొద్ది రోజులుగా తీవ్ర మనస్తవం చెందానని శ్రీ అయినప్పటికీ వైద్యులతీరు ఇబ్బందులు తాళ లేక ఆత్మహత్య చేసుకోనిచనిపోవాలని నిర్ణయించుకున్నాననీ ఆమె తెలిపారు. వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మహిళ డాక్టర్లు సిబ్బందిని చాలా వేధిస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. వైద్యుల వేధింపులు భరించలేక ఇక్కడ పని



చేసిన ఓఎఎన్ఎం తనఉద్యోగం మానేసినట్లు తెలిసింది అలాగే సిబ్బంది కూడా వైద్యులు పెట్టే ఇబ్బందులు బయటకు చెప్పకుండా సెలవు పై లేదా బదిలీలు చేసుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు ఆస్పత్రిలో పనిచేసే కొందరు సిబ్బంది తెలిపారు. జిల్లా వైద్య శాఖ యంత్రాంగం ఆసుపత్రిలో సిబ్బందిని వేధిస్తున్న డాక్టర్ల తీరూ పై విచారణ జరిపిచర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఎఎన్ఎంకు మెరుగైన చికిత్స అందించేందుకు 108 అంబులెన్స్ లో మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జాతీయ లోక్ ఆధాలాత్ ను సద్వినియోగం చేసుకోవాలి

-జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్

మార్చి 27 (తెలంగాణ పత్రిక )



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ శనివారం 28వ తేదీన ఉదయం 10:00 గంటలకు జహీరాబాద్ కోర్టు సముదాయంలో “జాతీయ లోక్ ఆధాలాత్” నిర్వయించబడుతుంది.కావున ఈ సందర్భంగా రాజీపడదగ్గ(Compoundable)అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు మరియు పెండింగ్ లో ఉన్న (Drunken Driving Cases and E-petty Cases) సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని లోక్ ఆడాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కావున సంబంధిత కేసులలో ఉన్న కాక్షిదారులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకొని, నీర్ణిత సమయానికి కోర్టుకు హాజరు కావాలని జహీరాబాద్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు తెలియ జేసారు.

## ప్రమాదాలు నివారించడమే ప్రధాన లక్ష్యం

-సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ

నర్సంపేట/దుగ్గొండి/మార్చి 27 తెలంగాణ పత్రిక



హైవేపై రాకపోకలు సాగించే వాహనదారులకి వెళ్లే రోడ్డుపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ ఎస్సై రావుల రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట కార్యచరణ ఏర్పాటు, ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడమే ప్రధాన లక్ష్యం ,ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రదేశంలో వాహనదారులకు అవగాహన చేయడానికి హెచ్చరిక బోర్డులను ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి మళ్ళీ అట్టి ప్రదేశంలో ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్త దుగ్గొండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎస్సై రావుల రణధీర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డుపై తమ వాహనాలు రైడ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి. ఎట్టి పరిస్థితుల్లో నైన మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కాకూడదని రణధీర్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో దుగ్గొండి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీలోజిపల్లి, కొదురుపాక గ్రామాల్లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

- పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 27, తెలంగాణ పత్రిక



శ్రీ రామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా నీలోజిపల్లి ,కొదురుపాక గ్రామాల్లో సేవాదూత ఆధ్వర్యంలో భారీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకుని భక్తులకు మరియు స్థానిక పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఆవుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూనె ప్యాకెట్లు, చక్కెర, పప్పులు, బెల్లం వంటి వస్తువులతో పాటు చిన్న పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. భక్తి భావంతో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సేవా కార్యక్రమంలో సహాయకర్తలుగా ఆవుల నాగరాజు, పెంతల బాల్ రెడ్డి, గూడ రాజు, గూడ కిషన్, చెంచు సంపత్, అనిల్ రెడ్డి, చెంచు నాగరాజు, కొనకట్ల తిరుపతి, బాల్యగారి రాజు, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామి వారి కళ్యాణ వేళ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీరామనవమి సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

వేములవాడ, మార్చి,27, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి పార్కింగ్ ప్లేస్ లో భక్తులకు 200 లీటర్ల మజ్జిగ పంపిణీ కార్యక్రమం హరి హర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.శ్రీ సీతారాముల కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు మజ్జిగ పంచడం జరిగిందని మానవ సేవే మాధవుని సేవా గా ముందు కూ పోతున్నామని భవిష్యత్తులో మునుముందుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హరి హర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండ వేణు, వైస్ చైర్మన్ చేకూర్తి నవీన్, కోశాధికారి హరీష్, సహాయ కార్యదర్శి రమేష్, ముఖ్య సలహాదారుడు అనిల్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- ప్రధాన విధుల గుండా భారీ శోభయాత్ర





ముధోల్:27మార్చ్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో శ్రీరామనవమి వేడుకలు ముధోల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా శుక్రవారం జరిగాయి. ముందుగా శ్రీ రామ మందిరంలో సీతారాముల కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకం గా అలంకరించిన ట్రాక్టర్ లో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరామునికి మంగళ హారతులను చేసి శోభాయాత్ర ను ప్రధాన వీధుల గుండా డీ జే సౌండ్ల మధ్య యువకుల నృత్యాలు పలువురిని ఎంత గానో ఆకట్టుకున్నాయి. జైశ్రీరామ్.. జైశ్రీరామ్ రామలక్ష్మణ జానకి జై భోలో హనుమానుకి అంటూ శోభయాత్రను కొనసాగించారు. అదేవిధంగా శ్రీరామ నవమి సందర్భంగా పలు ప్రధాన కూడళ్ల వద్ద మజ్జిగ ఏర్పాట్లను చేశారు. అనంతరం శ్రీ రామాలయం వ ద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐరవీందర్ నాయక్ ఆధ్వర్యం లో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ పోలీస్ సిబ్బంది. బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి,విప్

-భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు
-హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే





వేములవాడ, మార్చి -27, తెలంగాణ పత్రిక.

శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు మంత్రిని ఆలయ అతిథి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆధ్వర్యంలో శివార్చన స్టేజీ వద్ద నిర్వహించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేసేందుకు వచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, డీఎస్పీ శ్రీనివాసులు,తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుజాల్ పూర్ గ్రామానికి వైకుంఠ రథం అందజేత



కామారెడ్డి, మార్చ్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంతుజాల్ పూర్ గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో సౌకర్యం కల్పించేందుకు శుక్రవారం వైకుంఠ రథాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన దాతలు పెనుబెల్లి సుధాకర్ రెడ్డి, పెనుబెల్లి వెంకట్ రెడ్డి , కొత్త ప్రభాకర్ రెడ్డి(దుబ్బాక ఎమ్మెల్యే) ముగ్గురు సోదరులు కలిసి తమ తండ్రి పెనుబెల్లి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు. గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఈ రథం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దాతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు దాతలను అభినందించారు. గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత - శ్రీనివాస్, ఉపసర్పంచ్ రంగయ్య గారి లక్ష్మారెడ్డి, దాతలు సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ చెల్లాపురం వెంకట్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ సాన్నిహిత్యంపై ఆతిథ్య ఉపన్యాసం

-విద్యా పరిశోధనను విపులీకరించిన సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ తేజస్విని నిరంజన

పటాన్చెరు నియోజకవర్గం మార్చ్ 27 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్లం, ఇతర భారత విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ సాన్నిహిత్యం: అంతర్-ఆసియాలో యువతులు అనే శీర్షిక శుక్రవారం ప్రత్యేక ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిని గీతంలోని సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ తేజస్విని నిరంజన అందించారు. ఆసియా నగరాలైన హాంగ్ కాంగ్, సింగపూర్, గ్వాంగ్ జౌ, బెంగళూరులలో ఆమె ఇటీవల జరిపిన బహుళ-ప్రాంతీయ పరిశోధన ఆధారంగా, నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల సంస్కృతులచే రూపుదిద్దుకున్న డిజిటల్ మాధ్యమం, యువతులు తమ గుర్తింపు, సంబంధాలు, ఆత్మీయతను నిర్వహించుకునే విధానాలను ఎలా మారుస్తుందో ప్రొఫెసర్ నిరంజన



అన్వేషించారు. ప్రజా, వ్యక్తిగత జీవితాల మధ్య సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ, డిజిటల్ మాధ్యమాల ద్వారా సామాజికత ఆవిర్భావం, రోజువారీ అనుభవంలో స్మార్ట్ ఫోన్ల పాత్ర కీలకంగా మారడం వంటి అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ఉపన్యాసం భాషా పద్ధతులు, ఆన్ లైన్-ఆఫ్ లైన్ సంబంధాలు, డిజిటల్ సన్నిహిత ప్రవర్తన యొక్క కొత్త రూపాలను కూడా పరిశీలించింది. సమకాలీన సందర్భాలలో భావప్రసార సరళి, ఫ్లాట్ ఫారమ్ వినియోగం, ఎంపిక చేసుకున్న భాషా వాడకం అనేవి భావోద్వేగ వ్యక్తీకరణను, సామాజిక సంబంధాలను ఎలా పునర్నిర్మిస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్




డాక్టర్ శామ్యూల్ థరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్లం, ఇతర భారత విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్ వందన సమర్పణతో ముగిసింది.వక్త గురించి: ప్రొఫెసర్ తేజస్విని నిరంజన గీతంలో డైరెక్టర్ గానే కాక, హాంకాంగ్ లోని లింగ్నాన్ విశ్వవిద్యాలయంలో అనుబంధ ప్రొఫెసర్. విశిష్ట పండితురాలైన ఆమె సంస్కృతి, సంగీతం, వలసానంతర అధ్యయనాలపై అనేక ప్రభావవంతమైన రచనలను చేయడమే గాక, సంపాదకత్వం వహించారు. ఆమె అమెరికన్ లిటరరీ ట్రాన్స్ లేటర్స్ అసోసియేషన్ వారిచే ఫిక్షన్ విభాగంలో జాతీయ అనువాద పురస్కారం పొందిన అవార్డు గ్రహీత, అనువాదకురాలు.

# పటాన్చెరులో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

పటాన్చెరు మార్చ్ 27 తెలంగాణ పత్రిక

శ్రీరామనవమి సందర్భంగా పటాన్చెరు డివిజన్‌లోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల హర్షధ్వానాలు, మంగళ వాయిద్యాల నాదం, వేదమంత్రాల మధ్య శుక్రవారం మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాల మధ్య స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అలాగే ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేయగా, వేలాది మంది





భక్తులు పాల్గొన్నారు. పుష్పాల అలంకరణలతో ఆలయం అందంగా ముస్తాబై, ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించింది. పట్టణమంతా విద్యుత్ దీపాలు, సీతారాముల చిత్రాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బండలగూడ, పంచముఖి హనుమాన్, శ్రీరామ్ నగర్, శాంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో 'ఆపద్బాంధవుడు

-ప్రాణం నిలిపే 108 చక్రం!
-ఒక్క ఫోన్ కాల్,ఒక్క నిండు ప్రాణం.
-ములుగు జిల్లాలో 108 సేవలూనవత్వం,ప్రాణాల కోసం పరిగెత్తే ఉపకారులు,తల్లి బిడ్డల ప్రాణాల కోసం టైం తో పోటీ..
-అత్యవసర ఆశా కిరణాలు,108 సేవల పై హర్షవ వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజానీకం.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 27:

ములుగు జిల్లాలో ఎక్కడో ఒక గ్రామం..రాత్రి వేళ ఉన్నట్టుంది గుండె నొప్పితో కుప్ప కూలిన ఒక వృద్ధురాలు భయంతో అల్లాడుతున్న కుటుంబ సభ్యులకు వెంటనే గుర్తొచ్చిన అంబులెన్స్ ఒకే ఒక్క కాల్ 108 కి సమాచారం. క్షణాల్లో సైరన్ మోగిస్తూ చేరుకున్న అంబులెన్స్, తక్షణమే ప్రాథమిక చికిత్స, మెరుగైన సేవలకైషె ఆసుపత్రికి తరలింపు,చివరికి బ్రతికిన వృద్ధురాలు,ఇది ఒక ఘటన మాత్రమే కాదు ములుగు జిల్లా ఏదో ఒక గ్రామంలో పునరావృతం అవుతున్న మానవతా గాథ.మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు



మొత్తం ములుగు జిల్లాలో అత్యవసర కేసులు చేసిన అంబులెన్స్ కేసుల వివరాలు 18886. మానవ మనుగడలో సగటు మనిషి జీవిత ప్రయాణంలో ఏదో ఒక పని కోసం ,పొట్ట కూటి కోసం కోటి విద్యలన్నట్లు అడుగు బయటపడితేనే అన్నం దొరికే సందర్భం ,ఏ ప్రమాదం ఎటు వైపు నుండి పొంచి ఉందో తెలియదు.ఈ క్షణంలో ఏ ఆపద వచ్చిన మనకు సడెన్ గా గుర్తొచ్చేది అంబులెన్స్ 108 సంస్థ. లిములుగు జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్ సేవలు అందించి కేసు వివరాలు: ముఖ్యంగా రోడ్డుప్రమాదాలు: 1569, ప్రెగ్నెన్సీ కేసులు: 2461, అకస్మారక స్తితి కేసులు: 827,కడుపు నొప్పి: 2437,శ్వాస కోశ సంబంధితవ్యాధులు: 1251, డొమెస్టిక్ ఆక్సిడెంట్ కేసులు:953,హార్ట్ ఎటాక్ గుండె సంబంధిత కేసులు: 932,గడ్డి



మందు ఇతర పురుగుమందులు: 863,మూర్ఛ ఫిట్స్ కేసులు: 647, ఆత్మహత్య సూసైడ్ కేసులు: 368,పక్షవాతం కేసులు: 271 ,జంతువు దాడి కేసులు: 445,బర్నింగ్ ఝశ్రీఅఋ గాయాలు: 47. ఇతర వ్యాధులకు సంబంధించినవి: 5816,ములుగు జిల్లా మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం కేసులు 18886 కేసులు చేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102 అత్యవసర సేవల ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్,ములుగు జిల్లా మేనేజర్ రాజు కుమార్ తెలిపారు. ప్రజలకు ఉచితంగా ప్రతి పల్లెలో,ప్రతి మారుమూల ప్రదేశాల్లో అత్యవసర సేవలకు,ఆపద్బాంధవులుగా సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి జిల్లా ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇల్లంతకుంట మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



ఇల్లంతకుంట, మార్చి 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు రామోజీపేట, రేపాక, అనంతారం, వెల్జిపూర్, అనంతగిరి, వంతడుపుల, గాలిపెల్లి, పోత్తూర్, వల్లంపట్ల గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా రామోజీపేట గ్రామంలోని ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రం శ్రీ సీతారాముల ఆలయంలో జరిగిన కళ్యాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఇల్లంతకుంట గ్రామంలోని గంగాధర క్షేత్రంలో మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామంలోని హనుమాన్ ఆలయంలో సర్పంచ్ మామిడి రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.



కిరాణా వ్యాపారుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అంతరి శ్రీకాంత్ వార్డ్ నెంబర్, ఫిల్టర్ వాటర్ పంపిణీ చేశారు, పుస్తె మట్టెలు, ఎర్రోజు వెంకటేశ్వర్లు వార్డు నెంబర్ ఎర్రోజు రవితేజ అందజేశారు, పలు కుల సంఘాలు నగదును అందజేశారు,ఈ కార్యక్రమంలో రుక్మాంబట్ల సీతారామశాస్త్రి , రాజేష్ శర్మ, లింగమూర్తి పంతులు, ఎస్పీ పంతులు, ఆనంద్ పంతులు పాల్గొన్నారు

# కేరళ హైస్కూల్ వీణవంక లో ఘనంగా సాగిన

## సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు అలరించిన చిన్నారుల నృత్యాలు







-ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్, ఎంఈఓ,ట్రాస్మా సెక్రటరీ...

వీణవంక ప్రతినిధి, మార్చి 27( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని కేరళ హైస్కూల్లో గురువారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, ఎంఈఓ శోభారాణి,జిల్లా ట్రాస్మా సెక్రటరీ, న్యూ మిలీనియం స్కూల్ జమ్మికుంట కరస్పాండెంట్ మునిపట్ల తిరుపతి రెడ్డి , స్కూల్ డైరెక్టర్, ట్రినిటీ స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ జాన్ థామస్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో సాంస్కృతిక నృత్యాలు, ఆటపాటలతో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను అంబరానంటిన సంబరాలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు మార్క్స్ మెమో పట్టా అందజేస్తూ గ్రాడ్యుయేషన్ సేరమని ని పండుగలాగా జరిపారు. అనంతరం సమావేశాలను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. రాబోయే తరాలకు కాబోయే వారసులు చిన్నారులేనని, కాలనగుణంగా విద్యార్థులలో ప్రతిభ అమోఘంగా పెరుగుతుందని, సెల్ఫోన్ కంటే వేగంగా పిల్లల్లో సాంకేతికత అభివృద్ధి చెందిందని, రానున్న పోటీ ప్రపంచానికి వారదులై నిలువాలన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుని సూచనతో ఉన్నతమైన స్థానాలకు చేరాలని, తల్లిదండ్రుల ఆశయ సాధనకు నిరంతరం పుస్తకాలతో పోటీపడి, పుట్టిన గ్రామానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్య తో ఉత్తమ స్థానానికి ఎదిగి, ప్రపంచం గర్వించే స్థాయిలో ఉండాలని, విద్యార్థులు ఉత్తమ విలువలతో తల్లిదండ్రుల మాటలను గౌరవిస్తూ, ఉపాధ్యాయుల కనుసన్నలలో విద్యను అర్జిస్తూ, అపారమైన విజ్ఞాన కుసుమంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమమును భాగంగా విచ్చేసిన అతిథులకు పాఠశాల జ్ఞాపికలను అందజేస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.25 సంవత్సరాల సుదీర్ఘ విద్యా బోధనలో ఎన్నో ఆటుపోట్లను అనుభవించి, కేరళ హైస్కూల్ వీణవంక లో ఎందరో విద్యార్థులను ఉత్తమ స్థానంలో నిలిపిన కేరళ స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మొట్టమొదటి బ్యాచ్ 2001 విద్యార్థులు ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ హెచ్ఎం మనోజ్ కుమార్,నిషా,కృషమోహన్ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యమనేత కామ్రేడ్ కుంజా రామన్న 22 వర్ధంతి వేడుకలు

-నివాళులు అర్పించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

-ఏజెన్సీ ప్రాంతాలలో వివిధ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని మోకాళ్ళపల్లిలో ఏఎల్టి వ్యవస్థాపకులు కుంజ రామన్న 22 వర్ధంతి సందర్భంగా... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో అడవీ దివిటీలు సీతక్క కుంజా రామన్న ఉద్యమ చరిత్ర అస్నాల శ్రీనివాస్ రచించిన నూతన పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీతరామ్ కుమారుడు కుంజ సూర్య కుసుమాంజలి ఉద్యమ కారులకు.. ఆదివాసి సంఘాలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అడవి దివిటీలు పుస్తకాలు పంపిణీ చేశారు. కుంజ రామన్నకు ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా ఆదివాసి ఉద్యమాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు, ఆదివాసి స్వయం పాలన కోసం పోరాడిన కుంజా రాము వర్ధంతి సందర్భంగా, ఏజెన్సీ ప్రాంతాలలో వివిధ ఆదివాసి సంఘాలు ఘనంగా నివాళులు అర్పించాయి. వరంగల్ జిల్లా పాకాల కొత్తగూడ మండలం, మోకాలపల్లి గ్రామంలో జన్మించిన కుంజా రాము. చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టి, ఆదివాసి హక్కులు, స్వయంపాలన, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. అడవుల్లోనే విద్యాభ్యాసం చేస్తూ.. ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకొని, గిరిజనుల జీవనోపాధి, భూమి, వనరుల హక్కుల కోసం వివిధ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. ఆదివాసి సమాజం విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక విధానాలు, స్వయంపాలన అవసరమని ఆయన విశ్వసించినట్లు నాయకులు తెలిపారు. ఆయన జీవితం ఆదివాసి హక్కుల కోసం జరిగిన పోరాట చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయనమని, కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. ఆదివాసి సమాజ ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# భిక్కనూరు గ్రామ పంచాయతీలో 'పాలన' అబాసుపాలు

-వివాదాల సుడిగుండంలో పాలకవర్గం!

భిక్కనూరు మార్చి 27 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో ప్రస్తుతం పాలకవర్గం తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒకవైపు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు మరోవైపు ఉండటంతో ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తై బజార్ వేలం రద్దు నుంచి మొదలైన వివాదం, ఇప్పుడు పాలకవర్గం ప్రతిష్టను దిగజార్చే స్థాయికి చేరుకుంది.తై బజార్ వేలం: నిబంధనల ఉల్లంఘనేనా? సాధారణంగా ప్రభుత్వ వేలం పాటలు పారదర్శకతతో జరగాలి. కానీ, భిక్కనూరులో వార్డ్ మెంబర్కే తై బజార్ కాంట్రాక్టు కేటాయించడం ఇప్పుడు పెద్ద దుమారాన్నే రేపుతోంది. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు నేరుగా కాంట్రాక్టులు పొందకూడదనే కనీస నిబంధన అధికారులకు తెలియదా? లేక పాలకవర్గం ఒత్తిడికి తలొగ్గారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం రచ్చకెక్కడంతో వేలం రద్దు కావడం, పాలకవర్గం వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.పరిశ్రమల విషయంలో 'నిమ్మకు నీరెత్తినట్లు'.. మండల వ్యాప్తంగా రసాయన పరిశ్రమల స్థాపన, వాటి వల్ల కలిగే కాలుష్యంపై ప్రజల్లో ఎప్పటి నుంచో ఆందోళన ఉంది. అయితే, ఈ విషయంలో పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక అసలు మర్మమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమల విషయంలో కఠినంగా ఉండాల్సిన పాలకవర్గం, మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.అక్రమ కట్టడాల విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 'అక్రమార్కులకు పాలకవర్గం అండదండలు ఉన్నాయా?' అనే వాదన బలపడుతోంది. స్తంభించిన అభివృద్ధి.. సమన్వయ లోపం..పాలకవర్గం బాధ్యతలు చేపట్టి మూడు నెలలు గడుస్తున్నా, ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా మొదలుపెట్టలేదు."15వ ఆర్థిక సంఘం నిధులు అంతో ఇంతో విడుదలైనప్పటికీ, వాటిని సద్వినియోగం చేయడంలో పాలకవర్గం విఫలమైంది. పనుల ప్రణాళిక కంటే వివాదాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది."మరో ప్రధాన



సమస్య అధికారులు మరియు పాలకవర్గం మధ్య సమన్వయం లేకపోవడం. ఇరు వర్గాల మధ్య సఖ్యత లేకపోవడంతో సామాన్య ప్రజలు తమ సమస్యల కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. ప్రతిష్టకే మాయని మచ్చ.. భిక్కనూరు వంటి చారిత్రాత్మక మరియు కీలకమైన గ్రామంలో పాలన ఇంతలా అస్తవ్యస్తంగా మారడం ఆందోళనకరం. అక్రమ కేటాయింపులు, కాలుష్య పరిశ్రమలపై ఉదాసీనత, మరియు అభివృద్ధిలో వెనుకబాటుతనం భిక్కనూరు ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇప్పటికైనా పాలకవర్గం ఆత్మవిమర్శ చేసుకుని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంజన్న సన్నిధిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

ఊర్కొండ మార్చి 27 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బాతి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతరాముల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. రాముల వారి కళ్యాణం ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ ప్రవీణ్ ల మంత్రోత్సవాల మధ్యన అశేష ప్రజానీకం మధ్యన రాములోరీ కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ ఘటానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ అనంతరం స్వామివారిని దర్శించుకుని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జర్పుల రమేష్ నాయక్,ఉరుకొండ సర్పంచ్ మంజుల శ్రీనివాసులు, నాయకులు మనోహర్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీశైలం, మ్యకల శ్రీనివాసులు, అబ్దుల్ సమి, వహీదుద్దీన్, దేవాలయ అధికారులు మారుతి రావు, వరలక్ష్మి, సిబ్బంది భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

-పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి సీతక్క అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 27. (తెలంగాణ పత్రిక. )



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) అభాగ్యులకు భరోసా కల్పిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ?లబ్ధిదారులకు భరోసా, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురు బాధితులకు మంజూరైన చెక్కులను మంత్రి సీతక్క స్వయంగా అందజేశారు. ?ప్రజా ప్రభుత్వం ఇది సామాన్యుల ప్రభుత్వమని, పైసా ఖర్చు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ?క్షేత్రస్థాయి పర్యటన చెక్కుల పంపిణీ అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ?"కార్పొరేట్ వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తోంది. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం." అని మంత్రి సీతక్క అన్నారు. తధానంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, తమకు ఆర్థిక సహాయం అందించినందుకు ప్రభుత్వానికి అదేవిధంగా చొరవ తీసుకున్న మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వివో బిల్డింగ్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

ముధోల్:27మార్చ్(తెలంగాణ పత్రిక)



మండలంలోని విట్టోలి గ్రామానికి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో వివో బిల్డింగ్ పనులకు ఎమ్మెల్యే రామారావు పటేల్, స్థానిక సర్పంచ్ కాలేవార్ రుచిత -దిగంబర్ శుక్రవారం భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యత ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. దీంతో గ్రామంలో డ్రైనేజీ, తాగునీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో శిరీష, ఏపీ ఎం గురు చరణ్, పంచాయతీ సెక్రెటరీ అనూష,నాయకులు లక్ష్మీ నర్సగౌడ్,సత్య గౌడ్, గ్రామస్తులు నారాయణరెడ్డి, శంకర్ పటేల్,బాలాజీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి

-రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ

అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 27



గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

## పెట్రోల్ డీజిల్ కోరతపై వదంతులు నమ్మవద్దు బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ

తెలంగాణ పత్రిక బోధన్ మార్చ్ 27



బోధన్ పట్టణంలోని పెట్రోల్ డీజిల్ కొరత ఉందన్న వార్తను పట్టణ ప్రజలు గ్రామీణ ప్రజలు నమ్మవద్దని ఎలాంటి కొరత లేదని ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద గుంపులుగా చేరి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించవద్దని ఎవరో చెప్పిన మాటలు విని ఇబ్బందులకు గురి కావద్దని గ్రామీణ ప్రజలు పట్టణ ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బ్యారెళ్లలో పరిమితి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు అనవసరంగా భయాందోళనకు ప్రజలు గురికావద్దని మనకు సరిపడ ఇంధనం అందుబాటులో ఉంటుందని ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ తెలిపారు.

## సుజాతనగర్ బీ.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో పానకం పులిహోర పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 27



నిర్వహించిన శ్రీరామ నవమి సందర్భంగా సుజాతనగర్ సెంటర్ లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు పానకం పులిహోర పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న సుజాతనగర్ బి ఆర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ నాయకులు చింతలపూడి జగన్, పెద్దమళ్ల నరేంద్ర, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, రమణ రెడ్డి, చెల్లిరవి, రాములమ్మ(నిర్మల), కార్తీక్, కృష్ణ, అమన్, సాజిత్ వెంకటేష్, రాజు,కిషోర్, శ్రీకాంత్, బానోత్ బాలాజీ నాయక్, చెరుకూరి కొండ, కత్తి కృష్ణ, ఇర్ఫాన్ , నాగమౌళి, రాము, వెంకటనారాయణ,బాబా, రహీం, ఖదీర్, జమీల్, ధన్ను, భార్గవ్, నాగరాజు, సతీష్, సంగు రాజేష్, చంటి, ప్రదీప్, ఎస్ ఎన్ రావు, షబ్బీర్, చిన్న నాగ,యోగేష్, కత్తి నర్సింహారావ్ , శివ,తదితరులు పాల్గొన్నారు.

## మేడపల్లిలో శివాలయంలో ఘనంగా రుద్ర హోమం






నర్సంపేట మార్చి 27 తెలంగాణ పత్రిక

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మేడిపల్లి శివాలయంలో శుక్రవారం ఉదయాన్నే 5 గంటలకు సుప్రభాత సేవ , మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గణపతి పూజ నవగ్రహ పూజ రుద్రాభిషేకం రుద్ర హోమం నిర్వహించారు, ఈ సందర్భంగా శివ సాంబరాజ్ గురూజీ మాట్లాడుతూ రుద్ర హోమం అనేది శివుని రుద్రుని అనుగ్రహం కోసం నిర్వహించే అత్యంత శక్తివంతమైన వేదిక అగ్ని ఆచారం ఇది భయం ఆందోళన గత జన్మ పాపాలను తొలగించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని ప్రశాంతాతను విజయాలను ప్రసాదిస్తుందని అన్నారు. ప్రయోజనాలు తీవ్రమైన వ్యాధుల నివారణ పోగొట్టడం కర్మ దోషాలను నివారణ కుటుంబంలో సుఖసంతోషాలు మరియు శత్రు జయం విధానం గణపతి పూజ కలశ స్థాపన శ్రీ రుద్రం నమకం చమకం .....హోమ ద్రవ్యాలను అగ్నిలో అర్పించడం వల్ల సూక్ష్మ రూపంలో ఉన్న స్వామివారికి చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్న బోయిన రాహుల్, నీరటి అవినాష్, వంగ వీరభద్రస్వామి, కొడారి దేవేందర్ ,గాదం రవి యాదవ్,గాదం అంజన్ కుమార్, గౌరబోయిన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్‌పై అపోహలు విడిచిపెట్టాలి: మూడు జిల్లాల ఉన్నతాధికారి గంధం రాజేందర్

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 27 తెలంగాణ పత్రిక




సోలార్ విద్యుత్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను నమ్మకుండా, నిజాలను తెలుసుకుని వినియోగం పెంచుకోవాలని సోలార్ వరంగల్ మానుకోట ములుగు జిల్లాల ఉన్నతాధికారి గంధం రాజేందర్ (TGREDCO) సూచించారు. సోలార్ ప్యానెల్స్ వర్షం లేదా మబ్బుల్లో కూడా కొంత మేర విద్యుత్ ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. సోలార్ సిస్టమ్ ప్రారంభంలో ఖర్చుతో కూడుకున్నప్పటికీ, కొన్ని సంవత్సరాల్లోనే పెట్టుబడి తిరిగి వస్తుందని, దీర్ఘకాలంలో ఇది లాభదాయకమని చెప్పారు. ప్యానెల్స్‌కు ఎక్కువ మెయింటెనెన్స్ అవసరం లేదని, సాధారణంగా శుభ్రపరిచితే సరిపోతుందని వివరించారు. చిన్న ఇళ్లకు కూడా సోలార్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయని, ఇంటి అవసరానికి అనుగుణంగా ఎంపిక చేసుకోవచ్చని అన్నారు. మంచి నాణ్యత గల ప్యానెల్స్ దీర్ఘకాలం పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకుని, నమ్మకమైన సంస్థల ద్వారా ఇన్‌స్టాలేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

## శ్రీరామనవమి వేడుకల్లో భక్తి తరంగం... చందానగర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

-ప్రజలతో కలిసిమెలిసి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ యువనేత కాట్ల చంద్రశేఖర్ రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 27,(తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలుచోట్ల నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడగా, వేదమంత్రాల నాదంతో, మంగళ వాయిద్యాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు మంగళహారతులు పట్టి, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కాట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ భారతీయ సంస్కృతి, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శ్రీరాముడి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే భక్తులకు అన్నదానం, ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించిన కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక, కాలనీ ప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు భక్తులు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు..

## రాములోరికి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పించిన విప్, మున్సిపల్ చైర్మన్








వేములవాడ, మార్చి, 27, తెలంగాణ పత్రిక.

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న క్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక కల్యాణార్థం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గుడి చెరువులో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి పురపాలక సంఘం తరపున పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కలిసి ఈ వేడుకలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు.ముందుగా మున్సిపల్ కార్యాలయంలో పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాలు, కోలాటాలు మరియు వేద మంత్రోచ్చారణల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి రాజన్న సన్నిధి వరకు సాగిన ఈ శోభాయాత్రలో భక్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగించారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద దేవస్థాన అధికారులు వీరికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మరియు పుల్కం రాజు మాట్లాడుతూ.సీతారాముల పవిత్ర బంధం లోకానికి ఆదర్శమని కొనియాడారు.రాజన్న క్షేత్రంలో జరిగే ఈ మహోత్కార్యాన్ని వీక్షించేందుకు వచ్చే వేలాది మంది భక్తులకు మున్సిపాలిటీ తరపున పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చల్లని తాగునీరు మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించామని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా వేములవాడ నియోజకవర్గం పాడిపంటలతో విలసిల్లాలని ఆ దివ్యమూర్తులను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీవనదుర్గా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం









-ముఖ్యఅతిథిగా౼.పి.సి.సి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సతీ సామేతంగ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.
-దేవుని అరుణ సాయిలు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
-చంద్రకళ సతీసామేతంగా కూర్చొని కళ్యాణం

భిక్కనూరు మార్చి 27 (తెలంగాణ పత్రిక మండల ప్రతిని)

మండల కేంద్రంలో ఘనంగా శ్రీ వనదర్గా పెద్దమ్మ పెద్దిరాజుల ప్రతి ఏటా నిర్వహించే కళ్యాణ మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేసి,భాజా భజంత్రీలతో అమ్మవారికి తలంబ్రాలు.పుస్తె మట్టెలు ఎదుర్కొచ్చి దేవాలయం మండప ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలను అలంకరించి వేద బ్రాహ్మణులు శ్రీ కొడకండ్ల నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణర్థం, శ్రీ వనదుర్గా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవంకు ముదిరాజ్ సదర్ సంఘం అధ్యక్షులు బండి రాములు నిర్వహించారు, ఈ క్రమంలో భక్తులు మండల కేంద్రంతో పాటు వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం,కట్న కానుకలుసమర్పించారు,అనంతరం పోతరాజుల విన్యాసాలతో గావు కార్యక్రమం కనుల విందుగా కొనసాగింది,భిక్కనూరు గ్రామంలోని ముదిరాజ్ పాండిల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు,ఈ క్రమంలో రాత్రి 9:00 లకు అమ్మవారికి అలంకరించిన బోనాలు ముదిరాజ్ కులస్తులు ఇంటి నుండి భాజా భజంత్రీలతో అమ్మవారి దేవాలయానికి చేరుకున్నాయి.భక్తులకు దేవుని అరుణ-సాయిలు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వేములవాడలో వైభవంగా రాములోరి కళ్యాణం









-శివార్చన వేదికపై సీతారాముల కల్యాణ వేడుక
-లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

వేములవాడ, మార్చి,27, తెలంగాణ పత్రిక.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను రంగురంగుల పుష్పాలు మరియు మామిడి ఆకులు, అరటి తోరణాలతో అద్భుతంగా అలంకరించారు. ఈ పవిత్ర క్రతువులో మరింగంటి విజయసారథి కర్ణ దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ వేడుకకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో వేములవాడ పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# గ్రామీణ రోడ్లకు ఎమ్మెల్యే భూమి పూజ

**-రూ 12 కోట్ల 50 లక్షల నిధులు**

ముధోల్:27మార్చ్(తెలంగాణ పత్రిక)

గ్రామీణ రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ఎడ్ బిడ్ తండా నుండి తరోడ తండా వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల కింద రూ.5కోట్ల 80 లక్షలు,రువ్వీ తండా వయా గన్నోర ,ముధోల్ వరకు రూ.6 కోట్ల 70 లక్షల నిధులతో రహదారులకు ఎమ్మెల్యే భూమి పూజను చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 12 కోట్ల 50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ రహదారులకు త్వరలో టెండర్లను జరిపి పనులను త్వరతగతిన ప్రారంభించే విధంగా చూస్తానన్నారు. దీంతో రహదారుల నిర్మాణాలకు నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్ లు,నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు షబానా - ఏజాజుద్దీన్,కల్లెద కిష్టయ్య, మల్లేష్, ధూమ్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,నాయకులు లక్ష్మీ నర్సగౌడ్, తాటివార్ రమేష్, పట్టెపురం మోహన్



రెడ్డి ,సప్పటోళ్ల పోతన్న, ధర్మపురి శ్రీనివాస్,జీవన్, విట్టల్, లక్ష్మీ నారాయణ తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఐ నిత్యశ్రీ రామాలయంలో అన్నదానానికి విరాళం

**-20,116/- విరాళంతో గ్రామం పై ప్రేమను చాటుకున్న ఎన్ ఆర్ ఐ.**

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 27.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని రామాలయం నందు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మహా అన్నప్రసాదం (అన్నదానం) కార్యక్రమానికి ఎన్ఆర్ఐ కుమారి నిత్య శ్రీ రూ.20,116 విరాళంగా అందజేశారు.పినపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొత్త దామోదర్ గౌడ్, శ్రీలత దంపతుల పెద్ద కుమార్తె అయిన నిత్య శ్రీ విదేశాల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడి నివసిస్తున్నప్పటికీ స్వగ్రామంపై ప్రేమతో గ్రామంలో నెలకొన్న సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి తన వంతు సహకారం అందించాలనే ఆలోచనతో ఈ సేవా కార్యక్రమానికి సహకరించడం ప్రశంసనీయమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నిత్యశ్రీ ని పెద్దలు ఆశీర్వదిస్తూ, శ్రీరాముని కృపతో ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిత్య శ్రీ తాత చిర్రా రాములు, అమ్మమ్మ సరోజిని తదితరులు పాల్గొన్నారు.





# యుద్ధ వ్యతిరేక ర్యాలీని విజయ వంతం చేద్దాం

**-మార్చి 29 ఆదివారం ఉదయం 10:30 గంటలకు చార్మినా ర్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు**
**-అమెరికా, ఇజ్రాయెల్ యొక్క వలసాధిపత్య ధోరణి వల్ల ప్రపంచ శాంతికి ప్రమాదం**
**-రెండు దేశాల మూర్ఖత్వం, దుందుడుకుతనం ప్రపంచాన్ని కల్లోలంలోకి నెట్టివేస్తుంది**
**-మౌనాన్ని వీడండి....యుద్ధానికి వ్యతిరేకంగా గళాన్ని విప్పండి**
**-అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై చేస్తున్న అక్రమ యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం**
**- ఇరాన్ నాయకుల భయంకర హత్యలను ఖండిద్దాం..**
**-సీపీఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గోపన్న**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 27 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. ఇది కేవలం ఒక సంఘర్షణ కాదు. జరుగుతున్నది ఒక మారణ హోమం. చమురు, ఇతర ముఖ్య ఖనిజాల కోసం, దేశాలను ఆక్రమించాలనే యుద్ధకాంక్షతో, అన్యాయంగా, చట్ట వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాద దృక్పథంతో చేస్తున్న దుర్మార్గపు దాడి ఇది. మొదట ఇరాక్ (2003), తర్వాత వెనిజులా, ఇప్పుడు ఇరాన్ పైన అమెరికా ఆధిపత్య వైఖరితో దాడికి దిగింది. వనరుల కోసం ప్రారంభమైన ఈ యుద్ధం ఇప్పుడు నూతన వలసవాద భావజాలంతో నడిచే జాత్యహంకార దాడిగా మారింది. వారి లక్ష్యం ఆధిపత్యం. వారి ఆయుధం భయం. గత సంవత్సరం నుంచి ట్రంప్ మొదట అక్రమ సుంకాల ద్వారా, తర్వాత సైనిక దాడుల ద్వారా ప్రపంచంపై ఆధిపత్యానికి పూనుకున్నాడు. గత ఏడాది జూన్‌లో వారు ఆధార రహిత ఆరోపణలతో ఇరాన్‌పై దాడి చేశారు. ఎంత పెద్ద అబద్ధం చెప్పండి. దానిని పదే పదే చెప్పండి, అది నిజమవుతందన్న గోబెల్స్ పద్ధతిని ట్రంప్ ఆయుధంగా మార్చుకున్నాడు. ఇరాన్ అణు ఆయుధాలను తయారు చేస్తున్నదని అమెరికా చేస్తున్న ప్రచారం. కానీ ఇరాన్‌కు అసలు అణుబాంబు తయారీ ఉద్దేశం లేదని, అమెరికా జేబు సంస్థ "అంతర్జాతీయ అణు శక్తి సంస్థ" ( ఐఏఈఏ) వెల్లడించింది. అయినా ఈ విషయాన్ని అమెరికా పట్టించుకోలేదు. 2025 జూన్ నెలలో 12 రోజుల పాటు అమెరికా, ఇజ్రాయెల్ బాంబర్లు ఇరాన్ నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. దీంతో నిష్కారణంగా ఎందరో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినా ఇరాన్ తట్టుకొని నిలబడింది. ఇప్పుడు జరుగుతున్నది ఒక సాధారణ యుద్ధం కాదు. ఇది ప్రపంచ ఆర్థిక సంక్షోభంగా మారింది. వేల సంవత్సరాల అనుభవంతో, ఇరాన్ ఒక నిజాన్ని గ్రహించింది. ఈ రెండు శక్తివంతమైన దేశాలతో నేరుగా యుద్ధంలో గెలవలేమని యుద్ధతంత్రాన్ని మార్చింది. అమెరికాకు దాని మిత్ర దేశాలకు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని కలిగించే చర్యలకు దిగింది. "మీరు మా సదుపాయాలను ధ్వంసం చేయవచ్చు, కానీ మేము మీ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తాం." అని ఇరాన్ వాషింగ్టన్‌కు సందేశం పంపింది. స్పష్టమైన ముగింపు ప్రణాళిక లేకుండా అమెరికా మరో యుద్ధాన్ని ప్రారంభించింది. ప్రస్తుత యుద్ధం కూడా ఎన్నో ఏళ్ళపాటు సాగిన వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా యుద్ధాలనే గుర్తు చేస్తున్నది. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే వేలాది మంది ప్రాణాలు కోల్పోతారు. పెట్రోల్ గ్యాస్ మాత్రమే కాదు, అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. సాధారణ ప్రజల రోజు వారి జీవితంలో దుర్భర పరిస్థితులు తలేత్తుతాయి. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల వల్ల దెబ్బతిన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు మరో ఆర్థిక మాంద్యం ముంగింట్లో ఉంది. భారతదేశం చమురు, సహజవాయువు కై దిగుమతులపై ఆధారపడటం వల్ల, ఇపుడున్న పరిస్తుతుల్లో తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. చిన్న వ్యాపారాలు, ముఖ్యంగా హోటళ్లు మూత పడుతున్నాయి. ఉపాధి, ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటోంది. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణకు చెందిన సుమారు 15 లక్షల వలస కార్మికులు, మొత్తంగా బతకపోయిన కోటి మంది భారతీయులు ప్రమాదంలో ఉన్నారు. ఈ పరిస్థితులు చూస్తున్నపుడు యుద్ధ ప్రభావం నుంచి మనం తప్పించుకోలేమని అర్థం అవుతున్నది. ఇరాన్‌పై దాడికి ముందు రోజుల్లో, యుద్ధానికి సిద్ధమవుతున్న నేతన్యాహు ప్రభుత్వంతో మన ప్రధాన మంత్రి సన్నిహితంగా చర్చలు జరిపారు. మోడీ అనుసరించిన విధానాల వలన యుద్ధోన్మాదులతో భారతదేశం జత కట్టినట్టుగా కనపించింది. ఇంతటితో ఆగక అమెరికాను సంతోష పరిచేందుకు భారత ప్రభుత్వం మూడు ఇరాన్ చమురు ట్యాంకర్లను స్వాధీనం చేసుకుంది. తర్వాత, సంపూర్ణ మౌనం పాటించింది. జనసంహార ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వంతో ఆర్థిక, సైనిక ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇరాన్‌పై యుద్ధాన్ని ఖండించక పోవడంతో ప్రపంచ దేశాల ముందు మన దేశ ప్రతిష్ఠ దెబ్బ తిన్నది. ఈ యుద్ధాన్ని ఖండించకుండా మౌనం పాటించడం అంటే పరోక్షంగా మద్దతు తెలపడమే అవుతుంది. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు ప్రకృతి విపత్తుల వల్ల తలెత్తినవికావు. డొనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నేతన్యాహు ఏ కారణం లేకుండా ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించినందువల్లే మనం ఆర్థిక సంక్షోభం అంచున నిలబడి ఉన్నాం. ఈ అంతర్జాతీయ ఘర్షణలు భారత భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయి. ఈ వాస్తవాలను గ్రహించి ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అలీనోద్యమ స్ఫూర్తికి కట్టుబడి, యుద్ధాన్ని ఆపడానికి శాంతి కోసం దౌత్యపరమైన చర్యల్లో చురుకుగా పాల్గొనాలి. ప్రపంచ శాంతిని కోరుకుంటూ మార్చి 29 ఆదివారం నాడు నిర్వహించే యుద్ధ వ్యతిరేక ర్యాలిలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తన బాధ్యతను గుర్తు చేద్దాం ..? కదలండి - కదిలి రండి? అని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ గోపన్న పిలుపునిచ్చారు.




# గురుకుల ప్రవేశ పరీక్షకు దోమకొండ పోర్ట్ ప్రత్యేక కోచింగ్

**-ఈ సంవత్సరం 27 మంది ఎంపిక**

కామారెడ్డి, మార్చ్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం కూడా ఐదవ తరగతి ప్రవేశా గురుకుల పరీక్ష కోచింగ్ ఇవ్వడం జరిగింది. మనం ఇచ్చిన కోచింగ్ లో 33 మందిలో మొదటి విడతలో 27 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు పొందారు. వారి అడ్మిట్ కార్డులు అదించడమైనది. దీనికి సహకరించిన దోమకొండ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులకు, దోమకొండ ట్రస్ట్ ఆధ్యాత్మిక బృందం చాలా రాజశేఖర్, బండారి ఆనంద్ కి ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్, వినయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ట్రస్ట్ మేనేజర్ బాబ్జి విలేఖర్లకు తెలిపారు.



# మిర్యాలగూడ లో భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

**-స్వామివారి రుద్రయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 27:(తెలంగాణ పత్రిక):-

శ్రీరామనవమి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో భక్తి శ్రద్ధలతో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. శ్రీ సీతారాములు వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమంలో భాగంగా స్వామివారి రథయాత్రలో పాల్గొన్నారు. పట్టణంలోని రామాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రజలపై ఎల్లప్పుడూ ఉండి వారి పైరు పంటలు సమృద్ధిగా పండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజల లో పాల్గొన్నా జిల్లా ఎస్పీ



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 మార్చి

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు మెదక్ టౌన్‌లోని శ్రీ రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ గారికి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు శ్రీరాముడిని దర్శించుకుని జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, జిల్లాలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో ఐక్యత, శాంతి వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు.పూజల అనంతరం అర్చకులు ఎస్పీ గారికి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

**-తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల(బాలురు)**
**-ప్రిన్సిపల్ ఎండి ముజీబుద్దీన్**



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) నందు మార్చి 29 ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12. 30 వరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ముజీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల వెబ్ సైట్ నందు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో భద్రాచలం లో భక్తులకు మజ్జిగ వాటర్ బాటిల్స్ పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 27





సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో శ్రీరామ నవమి సంధర్భముగా శుక్రవారము నాడు భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ వేడుకకు విచ్చేసిన వేలాది భక్తులకు ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని మంచినీరు మజ్జిగ పాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఎ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య ఇతర అధికారులు పాల్గొని సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఎండీ సలీం



మాడ్గులపల్లి/నల్గొండ/మార్చి 27:(తెలంగాణ పత్రిక):-

ఈ రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల, రైస్ మిల్లులలో పని చేస్తున్నా కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కొడులను రద్దు చేయాలి, అలాగే దేశవ్యాప్తంగా గ్యాస్, డీజిల్, పెట్రోల్, చాలా ఉన్నది అని పాలకులు అంటున్నారు. కానీ రైతులు, కార్మికులు, మహిళలు మాత్రం "క్యూ" లో ఉండాల్సి వస్తుంది. స్టాక్ ఉంటే కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, విశాఖ పర్మినెంట్ ఎంప్లాయి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బొంగర్ల మల్లయ్య, సయ్యద్, బొంగర్ల సోమయ్య, విశాఖ కాంట్రాక్ట్ ఎంప్లాయీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, కొండల్, నయీం లక్ష్మయ్య, సురేష్, శ్రీను, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

-కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 27:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండలంలోని యూసుఫ్ పేట గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణ మహోత్సవానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం యూసుఫ్ పేట లోని ఈశ్వర ఆలయంలో భక్తులతో మారుమోగింది. ఆలయ అర్చకులు రమేష్ శర్మ, అభిషేకం,అర్చనలు ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. గ్రామం లోని వీధిలలో ఇళ్ళ ముందు ముగ్గులతో ప్రతి ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొంది. సీతారాముల కళ్యాణం వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తుల రామనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. సీత రాములను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు భజన పాటలతో ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో " కవ్వంపెల్లి " కి ఘన సన్మానం

గోదావరిఖని మార్చి 27(తెలంగాణ పత్రిక)







తెలంగాణ ప్రభుత్వ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళితరత్న కవ్వంపెల్లి సతీష్ కీ ఆత్మీయ సన్మానం జరిగింది.రామగుండం గురుకుల కళాశాల చైర్మన్గా గురుకుల కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేసి గురుకుల కళాశాల ల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దళితరత్న కవ్వంపెల్లి సతీష్ కు తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా మెంబర్గా నియమితులైన సందర్భంగా రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ మరియు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ సతీష్ రామగుండం గురుకుల కళాశాల అభివృద్ధికి అనేక రకాలుగా తన వంతు కృషి చేశారు అని విద్యార్థుల బంగారి భవిష్యత్తు బావుండాలని నిరంతరం కోరుకుంటాడు అని గురుకుల కళాశాలలో సమస్యలు తెలిపినప్పుడు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేశారు వారి కృషి అభినందనీయమని వారి జీవితంలో మరింత అత్యున్నత స్థాయికి వెళ్లాలని కొనియాడారు. రామగుండం గురుకుల కళాశాల చైర్మన్గా కృషిచేసిన కవ్వంపెల్లి సతీష్ కు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రావడం సంతోషకరమని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత కవ్వంపెల్లి సతీష్ మాట్లాడుతూ తనను నియమించిన కలెక్టర్ శ్రీ హర్ష కు,తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ బాధ్యతతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించింది అని విద్యార్థుల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను అని కార్యక్రమం చేపట్టిన రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ నాయకులకు ఉపాధ్యాయ బృందం కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవితో పాటు వాపూ రజిత జీవూ రజిత పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి మురళి, వైస్ చైర్మన్ మాధవి, ప్రధాన కార్యదర్శి. భాగ్యలక్ష్మి, కోశాధికారి అంజలి కార్యదర్శులు రజిత, సంధ్య, నాయకులు కన్నం సంపత్, నవీన, శైలజ, కళ్యాణి ,జ్యోతి, ప్రియాంక తో పాటు ఉపాధ్యాయులు రజిత, సమత, సాజిత, మానస, తేజస్విని,సునీత, నర్మద, మహేశ్వరీ, ఐశ్వర్య లతోపాటు పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమనీయం రాములోరి కళ్యాణం

-అత్యంత వైభవంగా జరిగిన కళ్యాణ వేడుకలు

-గోపాల్ వాడలో ఆకట్టుకున్న చిన్నారి కూచిపూడి నృత్యం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 27,(తెలంగాణ పత్రిక )

శ్రీ రామనవమి పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని పలు ఆలయాల్లో అత్యంత వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.శుక్రవారం పునర్వసు నక్షత్రాయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11 గం ల 45 ని, లకు శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ను పట్టణంలోని గోపాల్ వాడ లోగల శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ లో ఆలయ అర్చకులు నరసింహ చార్యులు ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం భక్తుల సమక్షంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. దేవుని కళ్యాణం గూర్చి భక్తులకు సవివరంగా తెలియజేస్తూ కళ్యాణం జరిపారు. జీలకర్ర, బెల్లం, కన్యాధానం విశిష్టతను తెలియజేశారు. ఓవైపు మండపంలో కళ్యాణం జరుపుతూనే మరోవైపు చిన్నారి అనవి చేసిన కూచిపూడి నృత్యం అందరిని అలరించింది.





భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ఎల్ ఈ డి స్క్రీన్ లు ఏర్పాటు చేయడంతో కళ్యాణ తంతు ప్రతి ఒక్కరు విక్షించారు. ఈ కళ్యాణ వేడుకల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యుటీ మేయర్ సల్ల రమ్య మహేష్ పాల్గొన్నారు.సీతా రాముల కళ్యాణం పురస్కరించుకొని లోక కళ్యాణర్థం ఆలయ అర్చకులు హోమం నిర్వహించారు. భక్తులకు వడపప్పు, బెల్లం పానకం అందించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఉత్సవ మూర్తుల విగ్రహాలు ఊరేగింపు. కళ్యాణం అనంతరం ఆలయ నిర్వాహకులు ఉత్సవ మూర్తుల విగ్రహాలను పుర వీధుల గుండ (పల్లకి సేవా) ఊరేగింపు నిర్వహించారు.రామ నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు, హనుమాన్ మాలధారణ స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.. కమనీయం.. రమణీయం..

-కనులారా తిలకించిన సీత రామ భక్తులు..

వీణవంక ప్రతినిధి, మార్చి 27 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో గ్రామ గ్రామాన శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, వల్బ పూర్, కనపర్తి, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, శ్రీరాములపేట గ్రామాలలో కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. శ్రీరామనవమి పర్వదిన శ్రీరామ భక్తులు ఉదయాన్నే నిద్ర లేచి, స్నానం ఆచరించి, ఇంటిని శుభ్రపరచుకొని ఇంట్లోని సభ్యులు నూతన దుస్తులు ధరించి, ఆయా గ్రామంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కదిలి వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. కళ్యాణ మహోత్సవంలో వేద బ్రాహ్మణులు గ్రామ సంకల్ప సిద్ధితో, గోత్రనామాలతో అష్టదిక్పాలకు దద్దరిల్లేలా, సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. అనంతరం వేద బ్రాహ్మణులు మాట్లాడుతూ.. లోక కళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, గ్రామాలలో ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సకల భోగాలతో నుండి నూరేళ్లు వర్ధిల్లారన్నారు. నిత్యం శ్రీరామ భక్తులు శ్రీరామ నామ జపం స్మరిస్తే సకల దోషాలు పోయి, సర్వ కార్యాలలో కార్యసిద్ధిని పొందుతారని, వేద బ్రాహ్మణులు ఆశీర్వచనాలు అందజేశారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి వంశీయుల ఆధ్వర్యంలో, కొండపాక లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, హిమ్మత్ నగర్ లో ఆలయ కమిటీ చైర్మన్ నల్ల తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో, వల్బపూర్ లో హనుమాన్ దేవాలయ చైర్మన్ గొరిగే శ్రీనివాస్, వైస్ చైర్మన్ నాంపల్లి కుమారస్వామి, సర్పంచ్ అందె శ్రీమతి,శివాలయ చైర్మెన్ పల్లెవేన రాజ్ కుమార్, మాజీ పాక్స్ డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ



దేవేందర్ గ్రామ ప్రజలు సీతారాముల కళ్యాణం మహోత్సవాలలో సంతోషంగా పాల్గొన్నారు. హిమ్మత్ నగర్, కొండపాక గ్రామాలలో కళ్యాణ మహోత్సవ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామ భక్తులకు హిమ్మత్ నగర్ లో శ్రీరామ భక్తుడు గెల్లు కొము రయ్య యాదవ్ పెద్ద ఎత్తున అరటి పండ్లను పంపిణీ చేశారు. శ్రీ సీతారాములకు టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

-తిలకించి పులకించిన భక్తజనం

దేవరుప్పుల, మార్చి 27 (తెలంగాణ పత్రిక)

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం తో పాటు మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయా గ్రామాలలో జరిగిన కళ్యాణ తంతును భక్తులు తిలకించి పులకరించిపోయారు. మండలంలోని కోలుకొండ గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ శ్రీరామచంద్రుడికి, సీతమ్మ తల్లికి తలంబ్రాలతో పాటు పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ తంతును గ్రామానికి చెందిన పూజారులు నిర్వహించగా భక్తులు అనేకమంది కార్యక్రమాన్ని తిలకించారు. ముందుగా శ్రీరామలక్ష్మణులతోపాటు సీతమ్మ తల్లి, ఆంజనేయ స్వామి విగ్రహాలను గ్రామంలోని పురవీధుల్లో డప్పు చప్పులతో, కోలాటాలు, చిరుతల భజనల తో ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు తీసుకువెళ్లి కళ్యాణం జరిపించారు. అనంతరం స్వామివారికి టెంకాయలు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. సీతారాంపురం గ్రామంలో జరిగిన రాములోరి కళ్యాణ మహోత్సవానికి అనేకమంది భక్తులు హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. కళ్యాణ తంతు కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన పూజారులు ఉప్పల గిరి ప్రసాద్, పానుగంటి రామలింగం నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అనేకమంది భక్తజనం తిలకించి పులకించిపోయారు. అదేవిధంగా పలు గ్రామాలలో ప్రజలు సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆయా



గ్రామాల్లో వేరువేరుగా జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పలు పార్టీల ప్రముఖులు, నాయకులు, భజన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా రాములోరి కళ్యాణం





తెలంగాణ పత్రిక మార్చి 27

సిరిసినగండ్ల గుట్టపైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ కన్నుల విందులుగా శుక్రవారం రోజున వేద పండితుల మధ్యలో అలంకరణ చేసిన పందిరిలో భక్తుల ఆవరంలో శ్రీరామనవమి సందర్భంగా అద్భుతంగా సీతారామ కళ్యాణం జరిగింది. ఎన్నడు లేని విధంగా సీతారామ కళ్యాణం చూడడానికి నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరసనగండ్ల అయోధ్య నగర్ 300 అడుగుల ఎత్తు గుట్టపైన వెలసిన సీతారామచంద్రస్వామి కళ్యాణం చూడడం భారీగా తరలివచ్చిన భక్తులు. అర్చకులు పూజారులు ఆలయ చైర్మన్ రామ్ శర్మ, ఈవో లు భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా సీతారామ కళ్యాణం అర్చకులు లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలోఅద్భుతంగా జరిపించారు, వైభవంగా నిర్వహించిన శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం భక్తి భావాలతో కళకళలాడింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, స్వామివారికి పుష్పాలతో, దీపాలతో అద్భుతంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు సీతారామచంద్ర స్వామి దర్శనం చేసుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కుటుంబ సమేతంగా హాజరై, రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు సీతారామ కళ్యాణం లో పాల్గొన్నారు. వారితోపాటు మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్ ,ఐక్యత పౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా అధికారులు, మండల రాజకీయ నాయకులు ,పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్ లో భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేసిన గెల్లు కొమురయ్య యాదవ్..




వీణవంక ప్రతినిధి, మార్చి 27 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరగగా, అదే గ్రామానికి చెందిన గెల్లు కొమురయ్య యాదవ్ గ్రామంలోని భక్తులకు పెద్ద ఎత్తున అరటిపండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో అరటి పండ్లు పంపిణీ ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ప్రతి మానవుడు దాన గుణం కలిగి ఉండాలని, శ్రీరామునికి హనుమంతుడు సహాయం చేసినట్లు, కష్టంలో ఉన్న ప్రతి వ్యక్తికి మన వంతు సహాయాన్ని అందించాలన్నారు. దైవ సంకల్పంతో చేసే ప్రతి పనులు నిర్విఘ్నంతో పూర్తవుతాయని , భగవత్ చింతనతో సర్వ కార్యసిద్ధి శీఘ్రంగా నెరవేరుతుందన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 27:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 31వ వార్డు బంగారుగడ్డలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష-నవీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాముల వారి గుడిలోని శ్రీరాముని దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. శ్రీరామ నవమి కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు భోజనం వడ్డించి సేవాభావాన్ని చాటారు. వారు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, 42వ వార్డు కౌన్సిలర్ సోమగాని శ్రీను,తో పాటు ఇతర వార్డు కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.

# జిల్లా అంతట అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

కామారెడ్డి ,మార్చ్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా)

శ్రీరామనవని సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని దోమకొండ బీబీపేట కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎల్లారెడ్డి బాన్సువాడ తదితర ప్రాంతాలలోని అనుమానాలయం, రామాలయాలలో సీతారాముల కల్యాణాన్ని భక్తులు ఆలయాల కమిటీ ప్రతినిధులు శు క్రవారం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి ఘనంగా సీతారాముల కల్యాణాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో పాటు పలువురు నాయకులు పెద్దలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. కామారెడ్డిలోని పంచముఖ హనుమాన్ ఆలయంలోనూ ఇతర హనుమాన్ ఆలయాల్లోనూ వేరువేరుగా సీతారాముల కల్యాణాన్ని జరిపించారు దోమకొండ మండల కేంద్రంలో శివరామాలయంలో బీబీపేట లోని హనుమాన్



ఆలయంలో యాడారం లోని వెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా ఘనంగా నిర్వహించారు సర్పంచులు భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు దోమకొండలో బిబిపేటలో భక్తులకు అన్నదానం చేశారు.బీబీపేట్ మండలం యడారం గ్రామంలోని రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు సంప్రదాయబద్ధంగా కళ్యాణాన్ని జరిపించారు.



భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోబ్బూరి సుధారాణి బాపురెడ్డి, టి. రఘునందన్ రావు, పి. తిరుమలరావు, డిఆర్డిఓ సిహెచ్ శ్రీనివాసరావు, సెర్ప్ స్టేట్ డైరెక్టర్ సిహెచ్ గోపాల్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ గొబ్బూరి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేశ్వరరావు, వెంకట్రావు, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు

-సీతారామ కళ్యాణం నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేసిన రామ భక్తులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 27)

దమ్మపేట మండల కేంద్రంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. నిర్వాహకులు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పెద్దలతో, పిల్లలతో కలిసి భక్తి శ్రద్ధలతో సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు. దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది కలిసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ సెంటర్ వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో, వడ్ల బజార్ రామాలయం నందు నిర్వాహకులు సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు పానకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు, ప్రధాన ఆలయం అర్బన్ కాలనీ శ్రీ కోదండ రామాలయం నందు, కాపుల బజార్ నందు ఏర్పాటు చేసిన అన్నదానంలో వందలాది భక్తులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం




పరకాల /గీసుకొండ/ మార్చి 27 తెలంగాణ పత్రిక

కీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో అంగరంగ వైభోగంగా రాములవారి కల్యాణం సీతారామచంద్రస్వామి, లక్షణామూర్తి, హనుమంతుని పంచలోహ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహించి తర్వాత పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలచే వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. వరుడు తరుపు బంధువులు విరాట్ స్వర్ణలత రవీందర్ రెడ్డి, వధువు తరపు బంధువులు గట్టు శిరీష నాగిరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవుళ్ళపల్లి నిర్వహించారు.. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు, సీతాదేవి దివ్య వివాహాన్ని సందర్శించే పవిత్ర కార్యక్రమం. ఇందులో పాల్గొనడం వల్ల ఆధ్యాత్మికంగా, మానసికంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఇది దైవ అనుగ్రహానికి పొందడానికి ఒక మంచి అవకాశం. సీతారాముల వివాహాన్ని దర్శించడం ద్వారా దంపతులకు ,ఐక్యత ,ప్రేమ పరస్పర గౌరవం పెరుగుతాయని విరాటి రవీందర్ రెడ్డి తెలిపారు.. వివాహ అనంతరం శ్రీరామున్ని సీతాదేవిని డప్పు సప్పులు బజాంత్రలతో ఊరేగింపరు.

## కన్నుల పండుగల శ్రీ సీతారాముల కళ్యాణం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముఖ్యంగా గంభీరావుపేట గ్రామంలోనీ అతి పురాతనమైన దేవస్థానంగా ప్రసిద్ధ చెందిన శ్రీ సీతారాముల ఆలయంలో జరిగిన కళ్యాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు స్థానికులు శ్రీ సీతారాములకు ఒడి బియ్యం మంగళహారలతో వచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది వేద పండితులచే శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు కళ్యాణం అనంతరం వివిధ దాతల సౌజన్యంతో అన్న ప్రసాదం లడ్డు మజ్జిగ మంచినీరు వితరణ అందజేశారు ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు మేజర్ గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "శ్రీరామనవమి"వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న.

-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్

నర్సంపేట మార్చి 27 తెలంగాణ పత్రిక

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని..నర్సంపేట పట్టణ పరిధిలోనీ కోర్టు పక్కన శ్రీ కనకదుర్గా మాత దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి..ముఖ్యఅతిథిగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించి,స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ .ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ.రాముడి అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.సీతారాముల కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించడం జరిగింది.స్వామివారి కల్యాణోత్సవంలో కనకదుర్గా మాత దేవాలయం కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దోమకొండ గడి కోటలో క్రికెట్ పోటీలు ప్రారంభ శీ

కామారెడ్డి,మార్చ్ 27 ,( తెలంగాణ పత్రిక జిల్లా)



కామారెడ్డి జిల్లాదోమకొండ లో నిర్వహించిన టోర్నమెంట్ పోటీలను శుక్రవారం స్థానికమాజీ జెడ్పిటిసి తీగలు తిరుమల గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని ఆయన అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

# గోదావరి నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 27

భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది.ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడిఆర్ఎఫ్ సిబ్బంది,స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాదితుడిని రక్షించి అంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది.ఆపదలో ఉన్న వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ( డిడిఆర్ఎఫ్) బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన డిడిఆర్ఎఫ్ బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్,కానిస్టేబుళ్ళు రమేష్,వినోద్ కుమార్,రాజేష్,ఫరీద్ బాబు,జమలయ్య,సాయి ఫణింద్ర,అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జీవుడికి ఉజ్జీవన మార్గమె ధర్మమార్గం

## శ్రీ రామాలయంలో సీతారామ కళ్యాణం ఘనంగా

నర్సంపేట మార్చి 27 తెలంగాణ పత్రిక



గుంటూరు పల్లె గ్రామం నర్సంపేట మండలం లోని కోరికల కొంగు బంగారం శ్రీరామాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం ఆణువంశీయ ఆలయ అర్చక పురోహితులు దాస్యం. రంగనాధస్వామి గ్రామ సర్పంచ్ బానోతు స్వామి పరివారము, గ్రామ పెద్దలు నాయకుల దేషింగ్ రావు, మహిళలు భక్తులు కళ్యాణ తళంబ్రాలతో వచ్చిలోక కళ్యాణం కోసం దేవతా మూర్తులకి కళ్యాణ మహోత్సవము కనుల పండువగా జరిగింది ఈ సందర్భంగా అర్చకులు రంగనాధ స్వామి మాట్లాడుతు మానవుడికి ఉజ్జీవన మార్గం అంటే ధర్మ మార్గము అని సాధారణ పండుగల్లో లాగా కాకుండా మానవ జాతికే ఒక గొప్ప పండుగ మహోత్సవము మానవ జీవన విధానాన్ని తెలిపే ఒక గొప్ప పండుగ శ్రీరాముడి రాజ్య పాలన ఒక ధర్మమార్గమే అలాగే మనము ధర్మంగా ఉంటే మనకి ఉత్తమ ఫలితములు ఉంటాయని మంచి పేరు కీర్తి రావాలి అంటే ఉత్తములకే సాధ్యం అని అట్లాగే గృహ ధర్మానికి ప్రతీక సీతమ్మ తల్లి ప్రతి గృహిణి కుటుంబ క్షేమము కోసం ఆచార సంప్రదాయం పాటించాలని ప్రతి సంవత్సరము గ్రామంల్ కళ్యాణ వేడుకలు జరుపుకోవాలని మామిడి తోరణాలతో అంకురార్పనతో మొదలయి కళ్యాణములు ఉరెరిగింపుతో పరిపూర్ణనైతుశీదని భక్తులకి మంగళశాశనాలు అశీదించారు, కార్యక్రమం లో దాతలు పెద్దలు ఉత్సవ మూర్థులకి తాళంబ్రాలు పోశారు, మహిళలు దంపతులు మాల మార్పిడి నృత్యాలతో అన్నదోస్తాల మధ్య పరిపూర్ణమైనధి, తీర్ధ ప్రసాదముతో వివాహ ఘట్టం తో పూర్తి ఐనది.

# గ్రామస్థాయిలో బిజెపిపార్టీ పటిష్టతకు కృషి చేయాలి

-ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



కామారెడ్డి ,మార్చి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా)

కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారంకామారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ బీజేపీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు, మోర్చా ల మండల అధ్యక్షులతో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లివెంకటరమణా రెడ్డి సమావేశమై పార్టీ పటిష్టత కోసం పార్టీ నాయకులకు ముఖ్య కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ల ఎన్నికలలో ఎక్కువ సీట్లు గెలిచే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అందుకు అందరం కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని బిజెపి మండల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయం ఆవరణలో 2 కోట్లతో కళ్యాణ మండపం ఏర్పాటు





-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్.
-హనుమాన్ జంక్షన్ వద్ద ఆంజనేయ స్వామి భారీ విగ్రహం ఏర్పాటు.
-మున్సిపల్ కార్యాలయం సమీపంలో వినాయక విగ్రహంఏర్పాటు.
-నగర సుందరీకరణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం-రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్.

గోదావరిఖని మార్చి 27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి).

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గోదావరిఖని శ్రీ కోదండ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్, నగర మేయర్ మహంకాళి స్వామి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు-తలంబ్రాలు సమర్పించారు. ఆలయంలో ఉన్న సీతారామ లక్ష్మణ స్వాముల ఉత్సవ విగ్రహాలను ఒక వేదికపై ఏర్పాటు చేసి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నగర మేయర్, సింగరేణి జిఎం లలిత్ కుమార్ దంపతులు, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదండ రామాలయం ఆవరణలో 2 కోట్ల నిధులతో కల్యాణ మండపం నిర్మిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా దానిని తీర్చిదిద్దుతామన్నారు. కోట్లాది రూపాయల నిధులతో నగరాన్ని సుందరీకరణ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక నగరం గా ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. ఇదే క్రమంలో హనుమాన్ జంక్షన్ బి. పవర్ హౌస్ వద్ద భారీ హనుమంతుని విగ్రహం ఏర్పాటు, సమ్మక్క జాతర ఆవరణలో సకల సదుపాయాలు కల్పించామన్నారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులు హనుమాన్ స్వాములకు పండ్లు పాలు పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధరించి దీక్షలో ఉన్న స్వాములకు నర్మాల గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు సేవాభావంతో పాలు, పండ్లు పంపిణీ చేసి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు, పెద్దలు సమూహంగా పాల్గొని స్వాములకు స్వయంగా పాలు, పండ్లు అందజేశారు. స్వాములు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని హర్షిస్తూ ముస్లిం సోదరులపై కృతజ్ఞతలు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా షేక్ షబ్బీర్ మాట్లాడుతూ మనం అందరం ఒకే సమాజానికి చెందినవారమే మతాలు వేర్వేరు అయినా మనసులు ఒక్కటే. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రేమ, ఐక్యతను పెంపొందించుకోవడం చాలా అవసరం అని తెలిపారు గ్రామ పెద్దలు మాట్లాడుతూ, నర్మాల గ్రామం ఎప్పటి నుంచో మతసౌహార్దానికి నిలయంగా ఉందని, హిందూ--ముస్లిం సోదరులు కలిసి పండుగలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని చెప్పారు ఇలాంటి సంఘటనలు సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తాయని, మత భేదాలు మనుషుల మధ్య విభేదాలకు కారణం కాకూడదనే సందేశాన్ని స్పష్టంగా చాటుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు నర్మాల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం మానవత్వం, ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలిచి



అందరికీ ఆదర్శంగా నిలిచింది ఈసందర్భంగా దుబ్బ హనుమాన్ దేవాలయం కమిటీ అధ్యక్షులు రాజబోయిన ఆంజనేయులు ఉప సర్పంచ్ సుదర్శన్,కోశాధికారి మధు, సభ్యులు రాము,రాజు, నర్సింలు, కిషోర్,ముస్లిం సోదరులు మహమ్మద్ ఖాసీం, కమిటీ కోశాధికారి సమీర్,వసిఉల్లాహ్, జాహేద్,రెహాన్, తదితరులు ఉన్నారు

# శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

-ఎమ్మెల్యే తనయుడు దంపతులు, జిల్లా ఎస్పీ

జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)మార్చి 27

ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలో దేవాలయంలో ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం భాగంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గారుగద్వాల ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి దంపతులు మరియు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులను పొందడం జరిగింది. ధరూర్ మండలంలోని పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలోశ్రీ సీతారాములు కళ్యాణం వేడుకలు ఎమ్మెల్యే తనయుడు నూతన దంపతులు చేసీతారాముల కళ్యాణం నిర్వహించారు శ్రీరామనవమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరామనవమి' హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 :15 గంటల వేళలో త్రేతాయుగంలో



జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. తండ్రి మాట జవదాటని వాడు. నిత్యము సత్యము పలికేవాడు. హిందూ మతానికి చెందిన వారు కాకపోయినా కూడా వారికి కూడా శ్రీరామచంద్రుడి గురించి తెలిసే ఉంటుంది. భక్తులు అమితమైన భక్తిశ్రద్ధలతో శ్రీరామచంద్రుడిని కొలుస్తారు. శ్రీరాముల ఆశీస్సులతో రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలకు మంచి



గిట్టుబాటు ధర రావాలి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి,జి. వేణుగోపాల్, విక్రమ్ సింహారెడ్డి మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళి, సర్పంచు విజయ్, నాయకులు విజయ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్ కురుమన్న, డి.ఎస్.పి సీఐ,ఎస్సైలు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసి ప్రాణం.. ఊపిరి కోసం పోరాటం

- అండగా నిలిచిన సహాయోగ్ ఫౌండేషన్
-కొత్తగూడ సబ్ - ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ చేతులమీదుగా ఆర్థిక సహాయం అందజేత

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంమార్చి27.(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. కల్మషం లేని ఆ చిన్నారి నవ్వులతో ఆ ఇల్లు కళకళలాడాలి.. మూడు నెలల పసిప్రాయంలోనే అడుగులు వేయకముందే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలి. కానీ విధి ఆ చిన్నారిపై పగబట్టింది. మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, బూరుగు గుంపు గ్రామానికి చెందిన, మల్లెల అశ్విని మహేష్ దంపతుల మూడు నెలల పాప.. నేడు ఊపిరితిత్తుల వ్యాధితో ఆసుపత్రి బెడ్‌పై ప్రాణాల కోసం పోరాడుతోంది. కన్నబిడ్డ పడుతున్న బాధను చూడలేక, ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. "మా బిడ్డను కాపాడండి" అంటూ వారు చేస్తున్న ఆర్తనాదం అందరినీ కలచి వేస్తోంది. ?కానీ.. మానవత్వం ఇంకా మరణించలేదని నిరూపించింది. సహాయోగ్ ఫౌండేషన్ ఆ చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు వెనుకాడలేదు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి మేమున్నామంటూ భరోసానిచ్చారు. తమ వంతు సహాయంగా 5,000 రూపాయల నగదును, సేవాగుణం కలిగిన స్థానిక ఎస్.ఐ. రాజ్ కుమార్ చేతుల మీదుగా, ఆ కుటుంబానికి అందజేసి తమ ఉదారతను



చాటుకున్నారు. ?ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ననుబోతుల లింగన్న యాదవ్, బండి రంజిత్ యాదవ్, వేయికండ్ల జితేందర్ లు పాల్గొని, ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# శ్రీరామ నవమి వేడుకలలో పాలుగోన్న బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు . ఎస్ రామచంద్రారెడ్డి

జోగులాంబ గద్వాల (తెలంగాణ పత్రిక)మార్చి 27

ఈరోజు శ్రీరామ నవమి సందర్బంగా సందర్బంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపల్ లో పలు ఆలయ కమిటి సభ్యులు సీతారాముల కళ్యాణం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కళ్యాణ కార్యక్రమం కు వెళ్లి దర్శనం అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని ధర్మాలకన్నా సనాతన దర్మం చాలాగొప్పది అని ఈరోజు మన దేశం ఇంత అభివృద్ధి చెందుతుంది అంటే ముఖ్యంగా సనాతన దర్మం వలన అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో అయిజ పట్టణ బీజేపీ అధ్యక్షులు తెలుగు నర్సింహా నాయకులు కె ఆర్.అశోక్, లక్ష్మణ్




గౌడ్, రాజశేఖర్, భీమన్న, శ్రీకాంత్, వర్మ,భీమన్న, కిషోర్ తదితరులు పాలుగోన్నారు.

# మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంఘనంగా నిర్వహించారు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 27 (తెలంగాణ పత్రిక):





ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ఉన్న పలు దేవాలయాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలు దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ వేద మంత్రంల మధ్య పురోహితులు ఘనంగా నిర్వహించారు. మాసాయిపేట మండల కేంద్రంలోని విఠలేశ్వరుని దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి మండల పరిధి హస్తాల పూర్ గ్రామ శివారులో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఉప్పు లింగాపూర్ గ్రామంలో సీతారాముల దేవాలయంలో వెల్దుర్తి మండల కేంద్రంలో విఠలేశ్వర దేవాలయంలో రాములోడి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తానికి జీలకర్ర బెల్లం పెట్టి వేద మంత్రోత్సవాల మధ్య సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. లోకకళ్యాణార్థం కోసం ప్రతి ఏట నిర్వహించే శ్రీరాముని కళ్యాణం ఈ ఏడాది నిర్వహించడం జరిగిందన్నారు. పురోహితులు భక్తులు మహిళలు పురుషులు కలిసి సీతారాముల కళ్యాణం లో పట్టు వస్త్రాలు పొడిబియాలు సమర్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## ఎదుర్లపల్లి గ్రామంలో నిశ్చితార్థం జరిగిన పెళ్లి క్యాన్సిల్ కావడంతో పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 27 (తెలంగాణ పత్రిక):



నిశ్చితార్థం జరిగిన పెళ్లి క్యాన్సిల్ కావడంతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఏదుల్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన దాసరి విజయ్ 24 గత కొద్ది రోజుల క్రితం తన బంధువుల అమ్మాయితో పెళ్లి సంబంధం కుదిరింది నిశ్చితార్థం జరిగిన పెళ్లి క్యాన్సిల్ కావడంతో మనస్థాపానికి గురైన విజయ్ గురువారం మధ్యాహ్నం తమ వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు సేవించారు. గమనించిన కుటుంబీకులు, గ్రామస్తులు విజయ్ ని చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించగా.. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విజయ్ శుక్రవారం మృతి చెందారు. మృతుడి తల్లిదండ్రులు శ్రీహరి సుగుణలు బోరుమని విలపించారు మృతుడికి ఓ సోదరుడు ఉన్నారు విజయ్ మృతితో ఏదులపల్లిలో విషాదం నెలకొనగా కుటుంబ సభ్యుల బంధువుల, స్నేహితుల రోదనలు మిన్నంటాయి

## రెండవ రోజు అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 27.



పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనంలో హ.భా.పా. శ్రీమతి అనసూయ రెడ్డి బాల్కికర్ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నేటి యువత సనాతన ధర్మం చూపిన బాటలో నడవాలని, చిన్నతనం నుంచే పిల్లలకు ధర్మం, క్రమశిక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు.సామూహిక భజనలు, నామ సంకీర్తనల ద్వారా గ్రామంలో సాత్విక శక్తి పెరుగుతుందని, మనస్సు నిర్మలమవుతుందని వివరించారు. మాలధారణ అనేది కేవలం బాహ్య రూపం కాదని, అది ఒక నియమబద్ధమైన జీవనశైలికి నిదర్శనమని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి రక్షణలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పోషించిన పాత్రను, శ్రీరామచంద్రుని ధర్మనిరతిని ఉదాహరణలుగా చెబుతూ భక్తులలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపారు. కల్లూర్ గ్రామమంతా హరినామ స్మరణతో భక్తి పారవశ్యంలో మునిగితేలింది.

# ఆర్.జి.1 ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు








గోదావరిఖని మార్చి 27(తెలంగాణ పత్రిక ప్రతినిధి )

అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి మరియు లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బంగ్లోస్ ఏరియా పార్కు లో అట్టహాసంగా ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిదులుగా స్థానిక యం.యల్.ఎ రామగుండం నియోజకవర్గ సతీమణి శ్రీమతి మనాలి టాకూర్ మరియు రామగుండం మున్సిఫల్ కమిషనర్ శ్రీమతి జె. అరుణశ్రీ, (ఐఏఎస్ ) మరియు కమిషనర్ ఆఫ్ పోలిస్ సతిమతి డాక్టర్ శ్రీమతి త్రిప్తిజా , ఆర్జీ.1 ఏరియా జిఎం శ్రీ డి.లలిత్ కుమార్ మరియు ఆర్జీ.2 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వనజ వెంకటయ్య లు పాల్గొని మొదట జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించడము జరిగినది. తదనంతరం రామగుండం మున్సిఫల్ కమిషనర్ జె. అరుణశ్రీ, (ఐఏఎస్ ) మాట్లడుతూ మా కుటుంబములో ముగ్గరము అమ్మయిలము అయిన కుడా మాకు ఎంతో స్వేచ్ఛా స్వాతంత్ర్యము ద్వారా మా అమ్మగారు గొప్పగా తీర్చిదిద్ది ఉన్నతంగా ఈరోజు ఉన్నందుకు ఎంతో గర్వకారణంగా ఉన్నదని ఇక్కడి వారికి స్వయం ఉపాది కొరకు సింగరేణి సేవా సమితి తోడ్పాటు అందిస్తున్నదాని దీనిని అందరు సద్వినియోగాపర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అథితి శ్రీమతి మనాలి టాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో ఎన్నో ఏరియాల ప్రజల యొక్క కష్టాలూ గమనించాను అని ఎక్కడ లేని విధంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు ఇక్కడ ఉన్న మహిళలకు వివిధ శిక్షణలు ఇస్తూ వారిలోని నైపుణ్యాన్ని బయటికి తీస్తూ వారికి సహకరిస్తూ వారిలో మనోస్తైర్యం నింపుతూ స్వయం ఉపాది కలిపిస్తున్నారని కొనియాడారు. ఒక మహిళకు అవకాశం ఇస్తే ఆకాశాన్ని కూడా హద్దుగా చేసుకొని ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు. అలాగే సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ మాట్లడుతూ స్త్రీలు తల్లిగా చెల్లిగా భార్యగా వివిధ భాద్యతలు పోషిస్తూ వారి పిల్లలను తీర్చి దిద్దుతూ ఉన్నతంగా ఎదుగుటకు ఇలా.. రకరకాలగా పోషించుతూ.. సమన్వయముతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ.. అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ... అక్షయపాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని. పస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సేవా సభ్యులు మరియు లేడిస్ క్లబ్ అద్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ హోదాలలో సేవలందించిన మహిళలకు మియు ముఖ్య అథితులకు సన్మానం చేసి బొకేలు మరియు బహుమతులు అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమములో సి.ఎం.ఓ.ఐ ప్రసిడెంట్ బి.మల్లేశం, యస్.ఓ.టు. జియం చంద్ర శేఖర్ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ హన్మంతరావు, సేవా సెక్రటరీ బీనాసింగ్, జాయింట్ సెక్రటరీ రజిత, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష చంద్ర శేఖర్, మరియు సేవా శిక్షకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మనసులో ధ్యానిస్తే కరుణించే శ్రీరాముడు,భక్తుల కొంగు బంగారం

-కవి,లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,మార్చ్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




భారతీయ సత్పురుషులు మహాత్ముల గురించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి అలాంటి కథల్లో తులసిగా చెప్పిన కథ గమనిస్తే తులసీ దాసు కాశీలో నివసిస్తున్నారు ప్రతి ఇంట ఆయనకు ఆయన తో ప్రియమైన రామాయణ గ్రంథానికి సత్కారాలు లభించే వి.రామ నామాన్ని భ్రమరంలా గా జపించే వారిముందుఆయ న పవిత్రమైన తులసి మొక్క ల గోచరించేవాడు. అలాంటి పరమ భక్తుల సందేహాలను తీర్చేవాడు.ఒకనాడుధనపాలుడునే ధనికుడు తులసీదా సు వద్దకు వచ్చాడు. అతడు పరమలోభి, అతడు అతడు ఒక ఆశ్చర్యకరమైన ప్రతిపాద న చేశాడు.ఇంటింటా శ్రీ రామ చంద్రుడు అనేక ఉపచారాల తో అర్పింపబడుతున్నాడని, మహాత్మా నాకు కూడాశ్రీరామచంద్రునిసకలోపాచారాలతో అర్పించాలని ఉందని అన్నా డు.అలాగే చెయ్యి నిన్నుఅడ్డ కునేది ఎవరు అన్నాడు. తుల సి దాసుఅదికాదుస్వామిఅర్చ నకు పూలు, పండ్లు, ధూప దీపాలు అవసరం కదా వీటికి దమ్మిడి ధన వ్యయం చేయ కుండా అర్చన జరిగే ఉపా యం చెప్పండి అన్నాడు. ధన పాలుడు అమితాశ్చ ర్యంతో ఆలోభిని అపరమాస్తకం తిల కించాడు తులసిదాసు. అతడు ఫిసినారితనం చూసిఆయ నకు జాలి కలిగింది. చాలా సేపు మౌనంగా ఉన్నాడు. చివరకు మానస పూజ తప్పించే నాకు అన్య మార్గం కనిపించడం లేదు. మానస పూజ అంటే అన్ని ఉపచారా లు కల్పానికలు నీవు అన్నీ చేస్తున్నట్లు మనసులో ఉంచా లి. నీవు కావాల్సిన అన్ని ఉపచారాలతో ఆ విధంగా చేయవచ్చు చిల్లి గవ్వ ఖర్చు కాదు అన్నాడు తులసీదాసు. ధన పాలుని ఆనందానికి అవ ధులు లేవు ఇంతకాలం ఇలాం టి ప్రణాళిక కోసమేతానుఎదు రు చూశాడు. అయితే కల్పా నికమైన ఎక్కువ పదార్థాలు నివేదింపడలచలేదు. అందు వల్ల ఏ విధంగా మానస పూజ చేయాలో చెప్పండి అని తుల సి దాసును అడిగారు. ధనపా లుడు.శ్రీరామచంద్రుని ఒక్క నిమిషం ధ్యానం చేసి ఆయన ప్రతిమను బంగారు సింహాస నం పై ప్రతిష్టించు రకరకాల పుష్పాలతో అలంకరించి ఆపై న వేడి చేసిన ఆవుపాలలో కాస్తంత పంచదార కలిపి నివే దన చేయు పంచదార కలప డం మాత్రం మరవకు సుమా! నా రాముడు పంచదార లేని పాలు త్రాగలేడు అని ఈవిధం గా మానస పూజ చేయమని దమ్మిడి వ్యయం కూడా కాద న్నాడు. ధనపాలుని లోబ గుణం అటుంచి అతడికి ఇష్ట మైన తులసీదాసునే గురువు గా ఎన్నుకొని ధన వ్యయం లేని మానస పూజ మొదలు పెట్టాడు.పంచదార ఎక్కువ వాడకం జరగరాదని ఒక చిన్న డబ్బా ఒక చిన్న చెంచా కొన్నా డు. అంతా ఊహలోనే నిజం గా అవి లేనప్పుడు ఈ విధం గా కొన్ని ఏళ్లు గడిచాయి. ఒక నాడు పాలు నివేదన వేళా మనసులో చెంచకనపడలేదు. చేసేది లేక డబ్బా నుండి పంచదార ను పాలల్లోకి పంపాడు. పంచదార ఎక్కువ పడింది వెంటనే మనసులో ఉన్న పాల గిన్నెలో చేయిపెట్టికరగనిపంచ దారతీసివేయసాగాడు15సంవ త్సరాలుగాఈలోభి మాన సిక పూజనుస్వీకరిస్తున్నాడు. శ్రీరామచంద్రుడు. అయినా అ తడు పిసినారితనం తగ్గలేదు. ప్రభువుకు అమితమైన అశు కంపన కలిగింది. భక్తుని చే యి గట్టిగా పట్టుకుని ధన పా ల పాలు కూడా కల్పనికమే, పంచదార కల్పానికిమేంచదారకొంచెంఎక్కువగాపడితేఏమిటయ్యాఉ ఒడనీయరాదుఅన్నాడు శ్రీరామచంద్రుని కర స్పర్శ మూలంగా ధనపాలు నిలో పరమ వైరాగ్యం కలి గిం ది. వెంటనే అతడు నిజమైన భక్తితో శ్రీ రాముని ధ్యానించి తరించాలని తపోభూమికి వెళ్లిపోయాడు. ఇది నిజంగా జరిగిన ఘటన దీన్నిబట్టి ఆ రాముడు కృప ఎలాంటిదో అర్థమవుతుంది.

## నర్సంపేట నుండి అన్నవరం, సింహాచలం టూర్ బస్సు ప్రారంభం




నర్సంపేట మార్చి 27 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట నుండి ఈ రోజు సూపర్ లగ్జరి బస్సు టూర్ ప్యాకేజి లో భాగంగా బయలుదేరింది ఈ బస్సు అన్నవరం, సింహాచలం, వైజాగ్, బుర్ర గుహలు, అరకు, సామర్లకోట, ద్రాక్షారామం, ద్వారకా తిరుమల, భద్రాచలం దైవ దర్శనాలు చేసుకుని 31/03/2026(మంగళవారం )రోజున సాయంత్రం 04గంటల వరకు నర్సంపేట చేరుకుంటుందని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి గారు, సూపర్ వైజర్ లు డిపో ఉద్యోగులు టూర్ కి వెళ్లే పర్యాటకులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ పత్రిక బోధన్ మార్చ్ 27..

బోధన్ పట్టణంలోని శకర్ నగర్ లో గల శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరి లాగానే ఈ సంవత్సరం కూడా పట్టు వస్త్రాలు 25 వేల నగదు రూపాయలు తలంబ్రాలకు రాముల వారి కళ్యాణానికి సమర్పించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి నాయకులు గట్టు హరికృష్ణ అంబం గ్రామ సర్పంచ్ పరుష సుమన్ రంజిత్ కట్టర్ శ్రీకాంత్ వీరేశం రాహుల్ మరియు తదితరులు పాల్గొన్నారుద

## దమ్మన్నపేటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

-సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి భక్తులు కుటుంబ సమేతంగా పెద్దలతో, పిల్లలతో కలిసి భక్తి శ్రద్ధలతో సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం గ్రామ సర్పంచ్ భక్తులకు వివిధ దాతల సహాయంతో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ కళ్యాణానికి గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కామారెడ్డిలోరైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

కామారెడ్డి, మార్చ్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం అర్థరాత్రి కామారెడ్డి బడా కసాఫ్ గల్లి రైల్వే ట్రాక్ పిల్లర్ నెంబర్ 513 బై 4 దాని వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ఏదో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు ఇతని వద్ద ఎలాంటి ఐడి ప్రూఫ్ లభించలేవు కాబట్టి తమరికి ఎవరైనా ఫిర్యాదు చేసిన తెలియపరచగలరని సాదు లింబాద్రి రైల్వే ఎస్సై కామారెడ్డి ఫోన్ నెంబర్ 87 126 58 614 విలేకరులకు వివరించారు.

## కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు

-సీతారామ కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిన...
-గ్రామ సర్పంచ్ కుసుకుంట్ల అంజయ్య



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 27:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. నిర్వాహకులు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పెద్దలతో, పిల్లలతో కలిసి భక్తి శ్రద్ధలతో సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు. పాములపాడు రాముల వారి గుడి వద్ద సర్పంచ్ కుసుకుంట్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి పాలకవర్గ సభ్యులు, సిబ్బంది కలిసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకులు సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు పానకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు, సీతారాముల విగ్రహాలను ఊరు మొత్తం ఊరేగించడం జరిగింది. అయొక్క ఊరేగింపులో గ్రామ ఉపసర్పంచ్, రామ భక్తులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

-ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయ్ని
-కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 27, తెలంగాణ పత్రిక



జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.ద

## శ్రీగాదలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సర్పంచ్

-హాజరైన కొండూరి రవీందర్ రావు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను గ్రామ సర్పంచ్ వేముల విజయలక్ష్మి మహేందర్ గౌడ్ తో కలిసి నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ప్రారంభించారు అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఊరు భద్రత మెరుగుపడుతుందని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు గ్రామపంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ బాల్ రాజు గౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చెరుపల్లిలో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





మంగపేట, మార్చి 27 (తెలంగాణ పత్రిక):

అధ్యాత్మికత వెల్లివిరిసిన వేళ.. వేద మంత్రోచ్చారణల నడుమ మంగపేట మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు మండల నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చారు. సీతారాముల పవిత్ర బంధాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించిన ఈ క్రతువు భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపింది.

-శోభాయమానంగా ఎదుర్కోలు ఉత్సవం

గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలు మరియు విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పెళ్లి కుమారుడి తరపు వారు, పెళ్లి కుమార్తె తరపు వారు పరస్పరం ఎదురుపడి జరుపుకున్న ఎదుర్కోలు ఉత్సవం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు చేసిన కోలాట ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

-లోక కల్యాణార్థం.. జీలకర్ర బెల్లం

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ ఘట్టాలను నిర్వహించారు. సీతమ్మ వారు, రామచంద్రమూర్తుల శిరస్సుపై ముత్యాల తలంబ్రాలు పోసే ఘట్టంలో భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో చెరుపల్లి పురవీధులు మారుమోగాయి. లోక కల్యాణం కోసం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ పురోహితులు ఈ క్రతువును దిగ్విజయంగా పూర్తి చేశారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు పులకించిపోయారు.

-భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ

కళ్యాణ వేడుక అనంతరం భక్తులకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని వడ్డించి ఆతిథ్యాన్ని చాటుకున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మజ్జిగ మరియు చల్లని తాగునీరు పంపిణీ చేశారు . ఈ వేడుకలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

-పల్లె ముంగిట భక్తి పారవశ్యం

?గ్రామం మొత్తం రామనామ స్మరణతో పులకించిపోయింది. ప్రతి ఇంటి ముంగిటా రంగురంగుల ముగ్గులు, మామిడి ఆకుల తోరణాలతో గ్రామం కొత్త పెళ్లికూతురిలా ముస్తాబైంది. స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

-నిరంతర భజనలు - సాంస్కృతిక సందడి

కళ్యాణ వేదిక వద్ద స్థానిక భజన బృందాలు ఆలపించిన కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.రామాయణ ఘట్టాల ప్రవచనాలు ఆధ్యాత్మిక పరిమళాన్ని వెదజల్లాయి. పండుగ వాతావరణం ఉట్టిపడేలా గ్రామ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశాయి.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

-ముఖ్య అతిథులుగా పోచారం ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 27.

కోటగిరి మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీతో పాటు, ఎక్లాస్‌పూర్ క్యాంప్ నాగేంద్రపురం క్యాంపు పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎక్లాస్‌పూర్ ఆలయ కమిటీ స్థానిక సర్పంచ్ వెల్లంకి సీతా కుమారి రంగబాబు చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. సీతారాముల కళ్యాణం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆదర్శవంతమైన వారి జీవిత విశేషాలను ఆయన భక్తులకు వివరించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెల్లంకి సీతాకుమారి రంగబాబు చౌదరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, మాజీ సొసైటీ చైర్మన్ వేణిగాళ్ల సునీల్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. వారితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం వేళలో బాజీ భజంత్రీలతో శోభాయాత్ర వీధుల గుండా భక్తులకు కనువిందులుగా చేశారు.ఈ



కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చుట్టుపక్క గ్రామాల భక్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 39వ డివిజన్లో ఘనంగా సీతారాముల కళ్యాణం

-పట్టు వస్త్రాలు సమర్పించిన కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్.

గోదావరిఖని మార్చి 27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్థానిక 39 వ డివిజన్లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం 39వ డివిజన్ కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించి ఘనంగా



సీతారాముల కల్యాణ కార్యక్రమాన్ని వందలాది భక్తజన సందోహం మధ్య వివాహ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు రామ్మోహన్



ఐలయ్య శ్రావణ్ పెట్టెమ్ రాజు సమ్మెట స్వప్న డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శీఘ్రమేవ ఎమ్మెల్యే పదవి ప్రాప్తిరస్తు'

-టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దంపతులకు పూజారి ఆశీర్వాదం

కామారెడ్డి, మార్చి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. స్వామి వారి కల్యాణాన్ని తిలకించి భక్తులు పరవశించిపోయారు. శ్రీరామనవమి సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ పలు ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆలయ పూజారి రమేష్ జోషి దంపతులిద్దరికీ ఆశీర్వచనం అందజేశారు. పూజలో పాల్గొన్న ఇద్దరినీ ఆశీర్వదిస్తూ 'శీఘ్రమేవ ఎమ్మెల్యే పదవి ప్రాప్తిరస్తు' అంటూ దీవించారు. ప్రస్తుతం ఆశీర్వచనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత కొద్దిరోజులుగా కామారెడ్డి ఎమ్మెల్యేగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం సాగుతోంది. దానికి సంబంధించిన గ్రౌండ్ వర్క్ కూడా చేసుకుంటున్నారన్న ప్రచారం నేపథ్యంలో



రాములోరి కల్యాణంలో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి దంపతులను పూజారి ఆశీర్వదించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు







**-పులకించిన పోమాల్ పల్లి భక్త జనం.**
**-పట్టువస్త్రాలను సమర్పించిన బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి దంపతులు.**

రంగారెడ్డి, మార్చి 27(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని పోమాల్ పల్లి గ్రామం ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.కళ్యాణ వేడుకల నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలు,పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి దంపతులు స్వామి వారికి స్వామివారికి పట్టువస్త్రాలతో, తలంబ్రాలను సమర్పించగా, కొక్కళ్ళ పల్లవి భాస్కర్ గుప్త, బండ లక్ష్మి కృష్ణయ్య యాదవ్, బండ శ్వేత గిరిందర్ యాదవ్, దాసరి యాదమ్మ నర్సింహా, నిదురం సునీత జంగయ్య యాదవ్, చాకలి లావణ్య మల్లేష్, దంపతులు కళ్యాణం నిర్వహించగా, అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఈ వేడుకలలో గ్రామం నుంచి చిన్నా పెద్దా, యువతీయువకులు, మహిళలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని, కల్యాణాన్ని జయప్రదం చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు సీనియర్ నాయకులు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకన్న బాబు యాదవ్, సంజీవ యాదవ్, రాజు, గిరి వర్మ, హాజరయ్యారు...

# సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో జోరుగా మద్యం విక్రయాలు

**-అధిక ధరలకు విచ్చలవిడిగా అమ్మకాలు**
**-గుట్ట కింద అంతా మద్యమే**

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శిరుసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అపచారానికి, అక్రమాలకు వేదికవుతున్నాయి. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరియాల్సింది పోయి, అక్రమార్కుల ధన దాహానికి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఒకవైపు అబ్కారీ అధికారులు "మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం' అని పత్రికా ప్రకటనలకే పరిమితమవుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం మద్యం ఏరులై పారుతోంది.

**గుట్ట దిగువన జోరుగా విక్రయాలు - నిలువు దోపిడీ:**

బ్రహ్మోత్సవాల రద్దీని ఆసరాగా చేసుకుని గుట్ట దిగువన బహిరంగంగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. కేవలం అమ్మడమే కాకుండా, సాధారణ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తూ భక్తులను నిలువునా దోచుకుంటున్నారు. పవిత్ర క్షేత్రానికి దర్శనం కోసం వచ్చే భక్తులు, ఈ మద్యం విక్రయదారుల ఆగడాలను చూసి విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల 'కాగితపు' హెచ్చరికలు:**

అబ్కారీ శాఖ అధికారులు కేవలం పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "మద్యం అమ్మితే చర్యలు తప్పవు" అని కాగితాల మీద చెప్పిన అధికారులు, కళ్లముందే విక్రయాలు జరుగుతున్నా కనీసం కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు శూన్యమని, అధికారుల ఉదాసీనత వల్లే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

**పేరుకే నిబంధనలు.. పాటించని వైన్స్ యాజమాన్యం**

మద్యం దుకాణాలు రాత్రి 10 గంటల వరకే మూసివేయాలని నిబంధన ఉన్నప్పటికీ చారకొండ మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్స్ లు రాత్రి 11



గంటకు కూడా దుకాణం తెరిచే ఉంచి మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో బులోరా వాహనంలో మద్యం కాటన్ లను శిరుసనగండ్ల జాతరకు తరలించారు.

**వివరణ ఇవ్వని ఎక్సైజ్ సీఐ**

శిరసనగండ్ల ఉత్సవాలలో మద్యం విక్రయాలపై కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డిని చేరవాణిలో సంప్రదించగా ఎలాంటి వివరణ ఇవ్వకుండా దాటవేశారు..

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం, అదేవిధంగా మండల కేంద్రం పరిధిలోని గ్రామ పంచాయతీ లకు చెందిన భక్తులు అందరూ, శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాల వేడుకలను, మేళతాళాల మధ్యన, ముత్యాల పందిరీలా నడుమ, భక్త జనుల సందోహాల మధ్యన, అయ్యవారి మంత్రోత్సవాల చమత్కారాల, పరి పరి సీతారాముల విజయగాతల ను స్మరించుకుంటూ.. శ్రీ సీతారాముల పుణ్య దంపతుల జీవన సరళిని, వారి మధ్య సాన్నిత్యాన్ని, వారు జీవితంలో ఎదుర్కొన్న కష్టా నష్టాలను, శ్రీసీతారాములకు ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకాన్ని వారి దాంపత్య జీవితం చరిత్రను



భక్తులకు వివరిస్తూ.. ఇదే తరహాలో ఈ భక్త జనులందరూ తమ జీవితాన్ని అరమరికలు లేకుండా సాగించాలని, ఆ చల్లని సీతారాముల దీవెనలు మీ అందరికీ ఎల్లప్పుడూ అందించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ.. ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను



భక్తజనులందరూ కనుల పండుగగా, తనువులు పులకరించే విధంగా, కనులు మీరుమిట్లుకొలిపే విధంగా శ్రీరామనవమి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమములలో గూడూరు మండలములోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## నీలోజిపల్లిలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 27, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పోటెత్తారు.ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజలందరి సహకారంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో, బ్రహ్మాండంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువతకు మరియు భక్తులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు.

## కల్లూర్ యువత పాదయాత్రగా కొండగట్టు దర్శనం



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 27.

పోతంగాల్ మండలం కల్లూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామం నుండి కొండగట్టు అంజన్న క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరిన యువ స్వాములకు గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొంటున్న యువకులను గ్రామ పెద్దలు, మిత్రులు పూలమాలలతో సత్కరించి, వారి యాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు.భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఈ పాదయాత్రను చేపట్టిన యువతను పలువురు అభినందించారు. హనుమంతుని ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, యువకులు క్షేమంగా యాత్ర ముగించుకుని తిరిగి రావాలని గ్రామస్థులు కోరుకున్నారు.ఈ కార్యమంలో గ్రామ పెద్దలు హనుమాన్ మలదరణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాములోరి కళ్యాణం వేడుకలు

**-వెంకమ్మగూడ, చేగూర్ గ్రామాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



రంగారెడ్డి,మార్చి 27(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

శ్రీరామనవమి పురస్కరించుకొని నందిగామ మండలంలోని వెంకమ్మగూడ, చేగూర్ గ్రామాలలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీ రామచంద్రుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ విట్టల్, వెంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, బుగ్గన్నగూడ మాజీ సర్పంచ్ రాజు, గురు రాజారావు, సతీష్, బీఆర్ఎస్ నాయకులు బండి మల్లయ్య, గుండాల శ్రీను, బంటరం మల్లేష్ గౌడ్, వెంకమ్మ గూడ వార్డు మెంబెర్స్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఈ నెల 29 రోజున ప్లానాట్/ఎన్ఐఓఎస్.పరీక్షలు

**-జిల్లా వయోజన విద్యాశాఖ డిఆర్డిఏ.రంగారెడ్డి జిల్లా వారి సమన్వయంతో నిర్వహణ.**
**-పరీక్షనిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.**
**-సెర్ప్ సిబ్బంది వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచన.**
**-జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కే.అనిత వెల్లడి.**

రంగారెడ్డి,మార్చి 27(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



న్యూ ఇండియా లీటరసీ ప్రోగ్రామ్స్, అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ అల్ ఇన్ సొసైటీ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం అక్టోబర్ నుండి అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులకు,జిల్లాలోని అన్ని మండలాల ఏపీఎమ్.లకు ఈ నెల 29 న జిల్లా వయోజన విద్యాశాఖ,డిఆర్.డిఎ.రంగారెడ్డి,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సమన్వయంతో నిర్వహించనున్న ప్లానట్/ఎన్ఐఓఎస్(NIOS)పరీక్షను అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కే.అనిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యాసకులు తమ గ్రామాలలోని సెర్ఫ్(SERP)సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.కాగా,జిల్లాలో మొత్తం 38869 మంది అభ్యాసకులు పరీక్షను రాయనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు చేశారు.పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం ఈ దిగువ తెలిపిన సూచనలు పాటించగలరన్నారు.ప్లానట్ /ఏన్ఐఓఎస్(NIOS)పరీక్ష రాసే అభ్యాసకుల లిస్టును గ్రామాల వారీగా తయారు చేసుకోగలరు.అభ్యాసకుల లిస్టులను సాఫ్ట్ కాపీ లను తయారు చేసుకోవాలి.పరీక్ష రాసే అభ్యాసకుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయవలెను.రిజిస్టర్ అయిన అభ్యాసకులు పరీక్షకు హాజరయ్యేలా చూడాలి.గ్రామపంచాయతీలలో పరీక్ష నిర్వహించబోయే పరీక్ష కేంద్రాలను గుర్తించాలి. పరీక్ష సమర్థవంతంగా నిర్వహించడం కొరకు ఇన్విజిలేటర్ లతో సహకరించగలరని రంగారెడ్డి జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత మీడియా కు తెలిపారు...

## 2వ వార్డులో నీటి సమస్యకు సర్పంచ్ పరిష్కారం

**-మినీ వాటర్ ట్యాంక్ కోసం భూమి పూజ చేసిన సర్పంచ్ మేరిగే భారతమ్మ**



రంగారెడ్డి,మార్చి 27(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

రంగా రెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలోని 2వ వార్డ్ లో వాటర్ సమస్యని గుర్తించిన వార్డ్ మెంబెర్ దుడ్డు మల్లమ్మ రమేష్ గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉపసర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంబడే స్పందించి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిపూజ చేయడం జరిగింది..2వ వార్డ్ మెంబెర్ మల్లమ్మ సర్పంచ్,ఉపసర్పంచ్ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్, ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,వార్డు సభ్యులు కాలే మహేష్, టీ.శేఖర్ గౌడ్, టీ. చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు దుడ్డు కృష్ణయ్య,జల్గం శ్రీశైలం, తడిసిన శ్రీరామ్ రెడ్డి, దుడ్డు మల్లయ్య,రాములు, జంగయ్య, శ్రీశైలం,మల్లయ్య, సప్పిడి వెంకటయ్య, ఈశ్వర్, చంద్రారెడ్డి పాల్గొన్నారు...